# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com    www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి    ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్    సంపుటి : 02    సంచిక : 165    మంగళవారం    20 - 10 - 2026    వెల : 4/-    పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial












## తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్
# పొదుపు బాటలో ప్రభుత్వం!

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 19 :**

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.పగటి వేళల్లో అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ

### కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత
# ప్రభుత్వానికి హెచ్చరిక



- నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
- లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
- మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 19 :**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో - మిగతా 2 లో

# ఆసియా పారా గేమ్స్‌లో భారత్ పతకాల వేట షురూ

- షూటింగ్‌లో స్వర్ణం, రజతం
- ఆసియా పారా గేమ్స్‌లో భారత్‌కు శుభారంభం
- మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో మోనాకు స్వర్ణం
- అవనీ లేఖరాకు రజత పతకం
- గేమ్స్ రికార్డు స్కోర్‌తో స్వర్ణం సాధించిన మోనా అగర్వాల్
- పోటీల తొలిరోజే పతకాల ఖాతా తెరిచిన భారత్



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 19 :**

జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్న 2026 ఆసియా పారా గేమ్స్‌లో భారత్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. పోటీల తొలిరోజైన సోమవారం, భారత పారా షూటర్లు పతకాల వేట ప్రారంభించారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ - మిగతా 2 లో

# కోలుకున్న ఎల్‌కే అద్వానీ ఆసుపత్రి నుంచి ఇంటికి



- ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ
- ఆరోగ్యం మెరుగుపడటంతో ఇవాళ డిశ్చార్జ్ చేసిన వైద్యులు
- న్యూరాలజిస్ట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స
- ఇటీవల వయోభారంతో పలుమార్లు ఆసుపత్రిలో చేరిన అద్వానీ

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 19 :**

బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేరిన 98 ఏళ్ల అద్వానీ, ఆరోగ్యం మెరుగుపడటంతో ఇవాళ ఇంటికి తిరిగి వెళ్లారు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి.ఈ నెల 16వ తేదీ సాయంత్రం అస్వస్థతకు గురవడంతో ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలోని పల్మనరీ విభాగంలో చేర్పించారు. సీనియర్ న్యూరాలజీ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ - మిగతా 2 లో




# పాకిస్థాన్‌లో ఆకలి కేకలు

- నివేదికలో షాకింగ్ విషయాలు!
- ప్రపంచ ఆహార సంక్షోభంలో టాప్ 10 దేశాల జాబితాలోకి పాకిస్థాన్
- ఆర్థిక ఒత్తిళ్లు, వాతావరణ మార్పులతో తీవ్రమవుతున్న ఆహార అభద్రత
- దేశంలో నాలుగింట ఒక కుటుంబం ఆహార కొరతను ఎదుర్కొంటోంది
- గోధుమలు, బియ్యం, మాంసం వంటి వాటి వినియోగం క్షీణత
- గ్రామీణ ప్రాంతాల్లో కోటి మందికి పైగా ప్రజలు తీవ్ర ఆహార సంక్షోభంలో ఉన్నట్లు నివేదిక

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 19 :**

ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న టాప్ 10 దేశాల జాబితాలో పాకిస్థాన్ చేరింది. ఆర్థిక ఒత్తిళ్లు, వాతావరణ మార్పుల వల్ల కలిగే - మిగతా 2 లో

## ఎలాన్ మస్క్
# సంచలన ప్రకటన

- అమెరికాలోని ప్రతి చిన్నారికీ ఉచితంగా స్పేస్‌ఎక్స్ షేర్
- వచ్చే ఏడాది ఈ పథకాన్ని అమలు చేస్తానని 'ఎక్స్'లో వెల్లడి
- ఈ బహుమతి మొత్తం విలువ సుమారు 10.5 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా
- పంపిణీ విధానం, అర్హతలపై ఇంకా స్పష్టత ఇవ్వని మస్క్




**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 19 :**

టెక్ దిగ్గజం, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ - మిగతా 2 లో

# విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు

- 99 శాతం ఇద్దరు మంత్రుల ద నుంచే!
- విజయ్ టీవీకేకు 2025-26లో రూ.13.3 కోట్ల విరాళాలు
- రూ.8.2 కోట్లు అందించిన ఆధవ్ అర్జున
- రంజిత్‌కుమార్ రూ.5 కోట్ల విరాళం
- అన్నాడీఎంకేకు రూ.161.35 కోట్లు, డీఎంకేకు రూ.191.19 కోట్ల విరాళాలు



2 లో..









## కాంగ్రెస్ నేతలకు
# లీగల్ నోటీసులు





- కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు
- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 19 :**

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ - మిగతా 2 లో

# సంపాదకీయం

## విద్వేష విషం..!



అదృష్టవశాత్తూ ఆ ఘోరం తప్పిపోయింది కానీ, ఆ తుపాకీ పనిచేసివుంటే? అన్న ప్రశ్న భారతీయుల మనసులు దొలిచేస్తోంది. అమెరికాలోని ఇల్లినోయీ శివారు ప్రాంతంలో హిందూ ఆలయంలో ఒక శ్వేతజాతీయుడు నరమేధానికి పయత్నించాడన్న వార్త భయం కలిగిస్తోంది. జాతివివక్షతో, హిందువులపై వ్యతిరేకతతో రగిలిపోతున్న అలెగ్జాండ్రోస్ పపోరాకిస్ అనే ఆ 19ఏళ్ళ యువకుడు పూర్తి సరంజామాతో భక్తులతో కిక్కిరిసిన ఆలయంలోకి ప్రవేశించి, విచ్చలవిడి కాల్పులకు యత్నించాడు. అయితే, చేతిలో ఉన్న రైఫిల్ అతడికి సహకరించకపోవడంతో అక్కడనుంచి జారుకొని, ఇంటికి తిరిగివచ్చి జామ్ అయిన రైఫిల్‌ను ఎలా సరిచేయాలన్నది ఇంటర్నెట్‌లో శోధించాడు. తాను చేసిన ఈ భయానకమైన ప్రయత్నాన్నంతా మిత్రుడితో పంచుకోవడంతో, అతడు దానిని పోలీసులకు తెలియపరచడంతో ఈ కుట్ర అంతా బయటపడింది. సదరు మిత్రుడు తనకు తెలిసిన రహస్యాన్ని పోలీసులతో గనుక పంచుకోకపోయివుంటే, విద్వేషంతో రగిలిపోతున్న ఈ ఉన్మాది మళ్ళీ ఆ ప్రయత్నానికి ఒడిగట్టేవాడేమో. ఏ విధమైన రక్షణలు, భద్రతా ఏర్పాట్లు లేని చోట విచక్షణారహితంగా కాల్పులు జరిగితే ఆ ఉన్మాదిని నిలువరించడం కూడా సాధ్యమయ్యేది కాదు. దేవాలయంపై దాడికుట్రను అమెరికా ప్రజాప్రతినిధులు, నేతలు, పౌరసమాజ సభ్యులు పలువురు తీవ్రంగా ఖండించారు, దేశంలో పెరిగిపోతున్న విద్వేషాన్ని సమష్టిగా ఎదుర్కోవాలన్నారు. అమెరికాలో వివక్షకు తావులేదని, జాతి, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దేశంలో స్వేచ్ఛగా జీవించగల వాతావరణం ఏర్పడాలని మరికొందరు హితవు చెప్పారు. ఈ ఘటన జరిగిన సమయంలో తాను కుటుంబసభ్యులతో కలిసి అక్కడే పూజలో ఉన్నానని, అమెరికాలో భారతీయులపై ద్వేషం, శ్వేతజాత్యహంకారం ఎంతగా పెరిగిపోయాయో ఈ ఉదంతం తెలియచెబుతోందని అమెరికా కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి వాపోయారు. ఈ కుట్రలో హిందూవ్యతిరేకత, భారతీయ సంతతికి చెందినవారిపట్ల హింసాత్మకమైన భావనలు ఉండటం కలవరపెడుతోందని భారత్ విదేశాంగశాఖ ప్రతినిధి కూడా ఆందోళన వెలిబుచ్చారు. శ్వేతజాతీయుడైన ఈ చిరుద్యోగి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంతటి ఘాతుకానికి ఎలా తెగించాడు, భారతీయులపట్ల అతడికి ఎందుకంత విద్వేషం? అన్న ప్రశ్నలకు నేరుగా సమాధానాలు ఉండవు. జాత్యహంకారం అమెరికాలో ఎప్పటినుంచో ఉన్నదే కానీ, అది విద్వేషంగా పరిణమించడంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కృషి కాదనలేనిది. తొలివిడత పాలనలో నాటిన బీజాలు మలివిడత అధ్యక్షుడు కావడానికి ఉపకరించి, క్రమంగా ఫలాలనిస్తున్నాయి. అమెరికా సమాజంలో ఇస్లామాఫోబియా, ఆసియన్లపై ద్వేషం ఎంతగా హెచ్చిందో చాలా నివేదికలు ఘోషిస్తూనే ఉన్నాయి. ఇతరదేశాలకు, జాతులకు చెందినవారిమీద డిజిటల్ వేదికల్లో విషం కక్కేవారిసంఖ్య ఏడాదికాలంలో మూడురెట్లు పెరిగింది. ఆన్‌లైన్ విద్వేషంతోపాటు, భారతీయులు నడిరోడ్డుమీద అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొంటున్న సంఘటనలు కూడా చూస్తున్నాం. 'అమెరికా ఫస్ట్' పేరిట ఇతరదేశాలవారిని చొరబాటుదారులుగా, దోపిడీదారులుగా అభివర్ణిస్తూ ట్రంప్ తనకు అనుకూలమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' ముసుగులో ఆయన మితవాదులను తీవ్రవాదులుగా మార్చుతున్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో, కక్షపూరిత వలస విధానాలతో తాను కోరుకుంటున్న సమాజాన్ని తయారుచేస్తున్నారనడానికి ఈ సంఘటన ఓ నిదర్శనం. భారతీయ కంపెనీల ఉద్యోగాలు, ఉద్యోగులు, వీసాలు ఇత్యాది విషయాల్లో ట్రంప్‌కు ఏమాత్రం తీసిపోనిరీతిలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్నారు. అంతిమంగా, జాత్యహంకార విద్వేషాన్ని దేశభక్తిగా భావించే ఉన్మాదులు తయారవుతున్నారు. వివక్షకూ, విద్వేషానికి గురవుతామన్న భయంతో భారతీయ అమెరికన్లలో మూడోవంతుమంది రాజకీయాల గురించి మాట్లాడటమే మానేశారట. భౌతికదాడులకు తోడుగా, ఏకంగా సామూహిక హత్యాకాండలకు కూడా భారతీయులు లక్ష్యాలుగా తయారుకావడం అత్యంత బాధాకరం. ప్రవాస భారతీయులకు ఈ సంఘటన ఒక హెచ్చరిక. అమెరికన్ సమాజంతో మమేకమవుతూ, తోటి అమెరికన్లతో కలసికట్టుగా వ్యవహరిస్తూ, వారితో సత్సంబంధాలు నెలకొల్పుకోవడం ఈ విషానికి విరుగుడు.

# నా జీవితంలో హింసకు చోటు లేదు

**మొదటిపేజీ తరువాయి -** మైనార్టీలకు కలిపి 63.6 శాతం సీట్లు కేటాయించామని బీసీలకే 35 శాతానికి పైగా అవకాశాలు కల్పించామని వెల్లడించారు. మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్థానాల్లోనూ యువత, మహిళలు, విద్యావంతులకు ప్రాధాన్యమిచ్చామని వెల్లడించారు. సోషల్ రీ-ఇంజనీరింగ్‌కు పెద్దపీట వేస్తూ ఒక్కో మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని వివరించారు. కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక రోడ్లు సైతం తవ్వుతూ విధ్వంసానికి దిగుతున్నారని సీఎం మండిపడ్డారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు పలుమార్లు కోర్టులను ఆశ్రయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పులను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలతో సామాన్య ప్రజలు నలిగిపోయిన రాయలసీమ ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎదుగుతోందని తెలిపారు. 'రాయలసీమ రైజింగ్' నినాదంతో ఈ ప్రాంతాన్ని మళ్లీ రత్నాల సీమగా మారుస్తున్నామని చెప్పారు. అభివృద్ధికి నమూనాగా, దేశానికే ఆదర్శంగా రాయలసీమ వృద్ధి చెందుతోందని వెల్లడించారు. ఒకప్పుడు ఫ్యాక్షనిజానికి పేరొందిన రాయలసీమ ఇప్పుడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని సీమలో తాజా మార్పులను చూసి అసూయపడే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'రెక్కల' పేరుతో ముందుకెళ్తున్నామని తెలిపారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వమే మళ్లీ శ్రీకారం చుట్టి నీరందించిందని చంద్రబాబు వెల్లడించారు. "వివేకాను చంపేసి ఆ నేరం నాపై మోపాలని కుట్ర పన్నారు. హింసకు నా జీవితంలో చోటు లేదు. నేరాలు, ఘోరాలు చేసేవాళ్లను చూసి నేను పారిపోను. నమ్మిన సిద్ధాంతం కోసం భయపడకుండా పనిచేశా. ఆడబిడ్డలపై అత్యాచారం చేస్తే అదే చివరిరోజు అని హెచ్చరించా. పోస్టర్లకు ఎక్కడైనా రక్తాభిషేకం చేస్తారా. జంతుబలి చేస్తారా హింసను ప్రోత్సహించడం కాదా. రప్పారప్పా రాజకీయాలు వద్దు నేరస్థులను ప్రోత్సహిం చవద్దు. కరడుగట్టిన నేరస్థులతో చాలా జాగ్రత్తగా ఉండాలి. పోలవరం ప్రాజెక్టును నాశనం చేసి డయాఫ్రం వాల్‌ను గోదావరిలో ముంచేసిన వైఎస్సార్సీపీ పాలనలో జరిగిన నష్టాన్ని అధిగమించి 2027 మార్చిలో ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచం మెచ్చేలా రాజధాని జరుగుతోందని వచ్చే ఫిబ్రవరిలో క్వాంటం కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను సైతం తట్టుకుని ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే 3 విధానాలతో పాలన సాగిస్తున్నామని, స్థానిక ఎన్నికలతో స్థానిక నాయకత్వం బలోపేతమవుతుందని అన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం పూర్తయితే దక్షిణాది రాష్ట్రాల మధ్య నీటి కోసం యుద్ధాలు తప్పుతాయని అభిప్రాయపడ్డారు. అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తున్నామని వివరించారు. ప్రజలు ఇచ్చిన 2024 ఎన్నికల తీర్పును బాధ్యతగా తీసుకుని నిమిషం కూడా వృథా చేయకుండా వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పని చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ప్రజల్లో భద్రత, భరోసా కల్పించామని తెలిపారు. వైఎస్సార్సీపీ విధ్వంసం, అరాచకాలు, దాడుల కారణంగానే ప్రజలు కూటమికి అండగా నిలిచారని దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ఘన విజయం సాధించామని అన్నారు. లక్షన్నర కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా మని, సంక్షేమ క్యాలెండర్ రూపొందించి కష్టాలు ఎదురైనా నిర్ణీత సమయానికి లబ్ధిదారులకు ప్రయోజనాలు అందిస్తున్నామని వెల్లడిం చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నా మని, ప్రభుత్వం అందించే 55 సేవలపై నిత్యం ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తూ లోపాలను సరిదిద్దుకుంటున్నామని చంద్రబాబు వివరించారు.

## ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**మొదటిపేజీ తరువాయి -** 3న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెలువడనున్నాయి. ప్రత్యేకాధికారులుగా వ్యవహరిస్తున్న వారే ఇంచుమించు మండలాలకు ఎన్నికల అధికారులుగా వ్యవహరించే వీలుంది. జడ్పీ డిప్యూటీ సీఈవోను ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. 28 జిల్లా పరిషత్‌లు, 659 జడ్పీటీసీలు, 659 ఎంపీపీలకు, 9829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 659 మండల కేంద్రాల్లో, 28 జిల్లా కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 2,81,34,518 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. మరోవైపు కలెక్టర్ ఇచ్చిన నివేదిక మేరకు మైదుకూరు పురపాలక ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం మళ్లీ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. నామినేషన్ పత్రాలను చించివేసినందున పరిశీలన కష్టమని తెలియజేశారు. ఈ మేరకు విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశాం. ఈనెల 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరిస్తాం. ఈనెల 24న నామినేషన్ల పరిశీలన, 27న ఉపసంహరణకు అవకాశం. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాలను ప్రకటిస్తాం. సరికొత్త సిస్టం తీసుకొచ్చి : రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మూస పద్ధతులకు స్వస్తి చెప్పి పూర్తిగా సాంకేతిక అంశాలను జోడించి ఎన్నికలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ 'ఎన్నికల మేనేజ్‌మెంట్ సిస్టం'(ఈఎంఎస్)ను తీసుకొచ్చింది. నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు ఈఎంఎస్‌లో లాగిన్, పాస్‌వర్డ్, ఓటీపీ కోసం సాఫ్ట్‌వేర్ అందిస్తారు. ఇందులో లాగిన్ అయితే ఓటరు జాబితా, మండలాల్లో ఎన్ని ఎంపీటీసీ స్థానాలున్నాయి ఎన్నికల విధానం ఏంటి వంటి అంశాలన్నీ ఉంటాయి. ఎన్నికల అధికారులకు ఏ స్థాయిలో ఏ సమాచారాన్ని పంపించాలి ఏ నమూనాలో పంపించాలి అనేవి ఇందులో పొందుపరిచి ఉంటాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి విడత, 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత జరగనున్నాయి. తొలి విడతలో భాగంగా నవంబర్ 13న నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. నామినేషన్లకు నవంబర్ 17 వరకు గడువు విధించారు. ఉపసంహరణ గడువు నవంబరు 21 కాగా నవంబర్ 26న ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 16న రెండో విడత నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. నామినేషన్లకు నవంబర్ 20 వరకు గడువు విధించారు. ఉపసంహరణ గడువు నవంబరు 24 కాగా నవంబర్ 29న ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడో విడత కోసం నవంబర్ 19న నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్లకు నవంబర్ 23 వరకు గడువు విధించారు. ఉపసంహరణ గడువు నవంబరు 27 కాగా డిసెంబర్ 2 ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## పాకిస్థాన్‌లో ఆకలి కేకలు

**మొదటిపేజీ తరువాయి -** నష్టాలు, సహాయం అందడంలో తగ్గుదల వంటి కారణాలతో ఆ దేశంలో ఆహార అభద్రత రోజురోజుకు తీవ్రమవుతోందని ఒక నివేదిక హెచ్చరించింది. 'ప్రాఫిట్ బై పాకిస్థాన్ టుడే' విశ్లేషణ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 47 దేశాల్లో 266 మిలియన్ల మంది తీవ్రమైన ఆకలితో అల్లాడుతున్నారు. ఈ సంఖ్య దశాబ్దం క్రితంతో పోలిస్తే రెట్టింపు కావడం గమనార్హం. తీవ్ర ఆహార సంక్షోభంతో బాధపడుతున్న వారిలో దాదాపు మూడింట రెండొంతుల మంది, అంటే సుమారు 177 మిలియన్ల ప్రజలు కేవలం పది దేశాల్లోనే ఉన్నారు. ఆ జాబితాలో పాకిస్థాన్‌తో పాటు ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, నైజీరియా, కాంగో, సూడాన్, యెమెన్, మయన్మార్, దక్షిణ సూడాన్, సిరియా ఉన్నాయి. జనాభా శాతంతో కాకుండా, ఆకలితో బాధపడుతున్న ప్రజల సంఖ్య ఆధారంగా పాకిస్థాన్‌ను ఈ జాబితాలో చేర్చినట్లు నివేదిక స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లోని 51 గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 1.06 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలు వాతావరణ మార్పుల ప్రభావానికి ఎక్కువగా గురవుతున్నాయి. 2018-19లో 15.92 శాతంగా ఉన్న మధ్యస్థ, తీవ్ర ఆహార అభద్రత కలిగిన కుటుంబాల సంఖ్య, 2024-25 నాటికి 24.35 శాతానికి పెరిగింది. అంటే.. ప్రస్తుతం దేశంలో దాదాపు ప్రతి నాలుగు కుటుంబాల్లో ఒక కుటుంబం ఆహార కొరతతో ఇబ్బంది పడుతోంది. ఇదే సమయంలో తీవ్రమైన ఆహార అభద్రత 2.37 శాతం నుంచి 5.04 శాతానికి పెరిగి రెట్టింపయింది. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (పీబీఎస్) గణాంకాల ప్రకారం.. జూన్ 2019 నుంచి జూన్ 2025 మధ్య కాలంలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) 117 శాతం పెరగడం ఆర్థిక ఒత్తిళ్లకు అద్దం పడుతోంది. దీనికి తోడు వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గి, గ్రామీణ కుటుంబాల ఆదాయంపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో ప్రజలు ఆహారం కోసం మార్కెట్లపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోంది. ఈ కాలంలో ప్రజలు గోధుమలు, బియ్యం, పప్పులు, మాంసం, గుడ్లు, పాల వినియోగాన్ని తగ్గించారని, అయితే వనస్పతి నెయ్యి వాడకం మాత్రం 81 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. ఆదాయం తగ్గడం, ధరలు పెరగడం వంటి కారణాలతో పాక్‌లో ఆహార లభ్యత, కొనుగోలు సామర్థ్యం రెండూ దెబ్బతిన్నాయి.




# విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు

**మొదటిపేజీ తరువాయి -** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.13.3 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందాయి. ఈ మొత్తంలో దాదాపు 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే వచ్చినట్లు భారత ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాలు వెల్లడిస్తున్నాయి. క్రీడలు, ప్రజాపనుల శాఖ మంత్రి ఆధవ్ అర్జున, మరో మంత్రి ఆర్‌వీ రంజిత్‌కుమార్ ఈ విరాళాల్లో ప్రధాన భాగస్వాములుగా ఉన్నారు. ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాల ప్రకారం.. ఆధవ్ అర్జున రూ.8.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. రంజిత్‌కుమార్ రూ.5 కోట్లు అందించారు. దీంతో పార్టీకి అందిన మొత్తం విరాళాల్లో అర్జున వాటా 60 శాతానికి పైగా ఉంది. టీవీకేకు అత్యధికంగా విరాళం ఇచ్చిన వ్యక్తిగా ఆయన నిలిచారు. ఈ ఇద్దరి విరాళాలతో పాటు మరో రెండు విరాళాలు కూడా పార్టీకి అందాయి. తూత్తుకుడి జిల్లా లయన్స్ టౌన్‌లో ఉన్న స్నో షో సంస్థ రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇచ్చింది. అదే చిరునామాలో నమోదైన స్నో ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ సంస్థ కూడా మరో రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందించింది. ఓవరాల్ గా ఈ నాలుగు విరాళాల మొత్తం రూ.13.3 కోట్లుగా ఉంది. ఇదిలా ఉండగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో అన్నాడీఎంకే సుమారు రూ.161.35 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందుకున్నట్లు ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. ఇందులో ట్రైగర్ అసోసియేట్స్ సంస్థ రూ.135 కోట్లతో అతిపెద్ద విరాళదారుగా నిలిచింది. డీఎంకేకు ఇదే ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.191.19 కోట్ల విరాళాలు అందాయి. ఆ పార్టీకి కూడా ట్రైగర్ అసోసియేట్స్ అత్యధికంగా రూ.125 కోట్లు ఇచ్చింది. కోల్‌కతాకు చెందిన ఈ లాటరీ సంస్థకు, తమిళనాడు లాటరీ వ్యాపారవేత్త శాంటియాగో మార్టిన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నట్లు కంపెనీ రికార్డులు సూచిస్తున్నాయి. ఆ సంస్థలో నియమిత భాగస్వామిగా ఉన్న సుబ్బయన్ నాగరాజన్.. మార్టిన్‌కు చాలాకాలంగా వ్యాపార సహచరుడిగా ఉన్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆ బాండ్లను అత్యధికంగా కొనుగోలు చేసిన సంస్థగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సంస్థ నిలిచింది. పథకం రద్దు తర్వాత బహిర్గతమైన వివరాల ప్రకారం.. ఈ సంస్థ ఎన్నికల బాండ్ల ద్వారా డీఎంకేకు రూ.509 కోట్ల విరాళాలు అందించింది.

## కోలుకున్న ఎల్‌కే అద్వానీ.. ఆసుపత్రి నుంచి ఇంటికి

**మొదటిపేజీ తరువాయి -** సూరి పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. చికిత్సకు ఆయన శరీరం స్పందించిందని, ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినందున డిశ్చార్జ్ చేస్తున్నట్లు అపోలో ఆసుపత్రి పేర్కొంది. అద్వానీ ఆసుపత్రిలో ఉన్నప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా శనివారం ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వయోభారం కారణంగా ఇటీవలి కాలంలో అద్వానీ పలుమార్లు ఆసుపత్రిలో చేరారు. ఈ ఏడాది మే నెలలో కూడా వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో కొన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందారు. అంతకుముందు 2024 డిసెంబర్‌లో కూడా ఆయనను ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)లో చేర్చి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## ఆసియా పారా గేమ్స్‌లో భారత్ పతకాల వేట షురూ

**మొదటిపేజీ తరువాయి -** ఎస్‌హెచ్1 విభాగంలో భారత క్రీడాకారిణులు మోనా అగర్వాల్ స్వర్ణం, అవనీ లేఖరా రజతం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఈ గేమ్స్‌లో భారత్‌కు ఇవే తొలి పతకాలు కావడం విశేషం. హోరాహోరీగా సాగిన ఫైనల్‌లో మోనా అగర్వాల్ 250.0 పాయింట్లతో ఆసియా పారా గేమ్స్ రికార్డు సృష్టించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కేవలం 0.4 పాయింట్ల స్వల్ప తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ అవనీ లేఖరా వెనుకబడింది. అవనీ 249.6 పాయింట్లతో రజత పతకంతో సరిపెట్టుకుంది. దక్షిణ కొరియాకు చెందిన లీ యున్రి 227.9 పాయింట్లతో కాంస్య పతకం గెలుచుకుంది. అంతకుముందు జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో కూడా భారత షూటర్లే ఆధిపత్యం ప్రదర్శించారు. మోనా అగర్వాల్ 629.1 పాయింట్లతో గేమ్స్ రికార్డు నెలకొల్పి అగ్రస్థానంలో నిలవగా, అవనీ లేఖరా 626.4 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించింది. తొలిరోజే రెండు పతకాలతో భారత్ ఈ మెగా ఈవెంట్‌లో తన ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది.

## ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన

**మొదటిపేజీ తరువాయి -** మస్క్ మరో సంచలన ప్రకటనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. అమెరికాలోని ప్రతి చిన్నారికి తన స్పేస్‌ఎక్స్ కంపెనీకి చెందిన ఒక్కో షేర్‌ను వచ్చే ఏడాది ఉచితంగా ఇస్తానని ఆయన వాగ్దానం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. "వచ్చే ఏడాది, అమెరికాలోని ప్రతి చిన్నారికి నా స్పేస్‌ఎక్స్ షేర్లలో ఒకదాన్ని ఇస్తాను. ఇలాంటి వాటిలో ఇది మొదటిది మాత్రమే" అని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రకటనతో ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. 2026 జూన్‌లో స్పేస్‌ఎక్స్ పబ్లిక్ ఇష్యూ (ఐపీవో)కి వచ్చిన సుమారు నాలుగు నెలల తర్వాత మస్క్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. అయితే, ఈ షేర్ల పంపిణీ ఎలా జరుగుతుంది, అర్హత ప్రమాణాలు ఏమిటి అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. షేర్లను నేరుగా పిల్లలకే ఇస్తారా లేదా వారి తల్లిదండ్రులు, సంరక్షకుల ఆధ్వర్యంలోని ఖాతాలలో జమ చేస్తారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుత అంచనాల ప్రకారం.. అమెరికాలో 18 ఏళ్లలోపు వయసున్న పిల్లలు సుమారు 72 మిలియన్ల మంది ఉన్నారు. ఇటీవల స్పేస్‌ఎక్స్ షేరు విలువ 146 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ లెక్కన, మస్క్ ప్రకటించిన ఈ భారీ పథకానికి దాదాపు 10.5 బిలియన్ డాలర్లు (రూ. 99,707కోట్లు) ఖర్చవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ బృహత్తర పథకం అమలుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి -** ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు





**మొదటిపేజీ తరువాయి -** తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

# తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

**మొదటిపేజీ తరువాయి -** నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ, కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్తుతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.



తొలివార్త తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com
మంగళవారం 20 - 10 - 2026

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి.



**ఖమ్మం అక్టోబర్ 19 ( తొలివార్త ):** కారేపల్లి మండలం గాదపాడు కోమట్ల గూడెం గ్రామానికి చెందిన మద్యబోయిన వెంకటేష్ మధ్య బోయిన రమ్య రఘునాథపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రమాద మృతుల మృతదేహాలకు నివాళులర్పించిన వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి. అతి చిన్న వయసులోనే అకాల మరణం పొందటం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. రోడ్డు ప్రయాణం చేసేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని జాగ్రత్తలు తీసుకోవాలని, తలకు హెల్మెట్లు ధరించాలని టాపిక్ నియమ నిబంధనలు అనుసరించాలని, అతివేగం ప్రమాదకరమని, రోడ్డు మార్గంలో వెళ్లేవారు ఇంటి వద్ద భార్య పిల్లలు ఉన్నారని గుర్తుంచుకోవాలని, అతివేగం మనిషి ప్రాణానికే ముప్పని కాబట్టి రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

## వలిగొండలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





**వలిగొండ, అక్టోబర్ 19 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పలు కాలనీల్లో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన దాండియా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలు, స్థానికులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాలని పేర్కొన్నారు. ఇటువంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెబుతాయని తెలిపారు. వలిగొండ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బతుకమ్మ వేడుకలు, దాండియా కార్యక్రమం సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో వలిగొండ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, నిర్వాహకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ

### డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల,



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** సద్దుల బతుకమ్మ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న-పాల్వంచలో కొత్వాల, పాతపాల్వంచ కార్పొరేటర్ విమలదేవి ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగిన బతుకమ్మ వేడుకలు,తెలంగాణలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ వేడుక అని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని చింతల చెరువుకట్ట ఘాటు, బాపూజీ నగర్ ఘాట్, వెంకటేశ్వర హిల్స్ కాలనీ ఘాట్, రాతిచెరువు ఘాటులలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో కొత్వాల, పాతపాల్వంచలోని తూర్పు బజార్, ముదిరాజ్ బజార్, రజక బజార్, మంగళ బజార్, గౌండ్ల బజార్, సాయినగర్ ప్రాంతాలలో, పాతపాల్వంచ 46 డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని సాంప్రదాయ నృత్యాలు చేసి, నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఆదివారం అర్ధరాత్రి వరకు వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ,అని అన్నారు. బతుకమ్మ అంటే ప్రకృతి అన్నారు. బతుకమ్మలు పేర్చి మహిళలు వాటి చుట్టూ తిరుగుతూ, ఆడి పాడటం సాంప్రదాయమని కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, దున్నపోతుల మణి, గొర్రె అన్నపూర్ణ, దంతెబోయిన నరేష్, సింధు తపస్వి, నాయకులు కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, నరిగె సుజాత, మిర్యాల కమలాకర్, షేక్ చాంద్ పాషా, ఎస్.కె షఫీ, వజ్జల రాము, బూసి శ్రీను, కె.లక్ష్మణ్, సంపత్, యాటా నాని, దున్నపోతుల రవి తదితరులు పాల్గొన్నారు.

## యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆశ్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణంలోని కొత్త ఎల్‌పీఎస్ కార్యాలయం ఎదురుగా, కర్ర డిపో వద్ద వృద్ధులు, అనాథలు, దివ్యాంగుల సేవే లక్ష్యంగా నిర్మిస్తున్న ఆశ్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా (రిజిస్ట్రేషన్ నంబర్: 7 ఆఫ్, 2024) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. సమాజంలో ఆదరణకు నోచుకోని వృద్ధులు, అనాథలు, దివ్యాంగులకు ఆశ్రయం కల్పించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, అవసరమైన వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.మానవత్వం, సేవాభావంతో ముందుకు సాగుతూ సమాజంలోని నిరుపేదలు, అభాగ్యులకు సహాయ సహకారాలు అందించడం,అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో కరాటే క్రీడాకారిణి భుక్య శ్రీవిద్య ను, ఘనంగా సన్మానం చేసిన

### సర్పంచ్ భూక్య జ్యోతి మాజీ ఎంపీటీసీ శంకర్



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** పాల్వంచ,మండలంలోని కొత్త సూరారం,బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని పాల్వంచ మండలం కొత్త సూరారం గ్రామంలో సింగరేణి జూనియర్ కళాశాల తరఫున కరాటేలో రాష్ట్రస్థాయికి ఎంపికైన భుక్య శ్రీవిద్యను గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.కరాటే క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ విద్య అయిన కరాటే నేర్చుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మార్గదర్శకత్వంలో కరాటేలో శిక్షణ పొందుతూ ప్రతిభ కనబరుస్తున్న భుక్య శ్రీవిద్య రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భుక్య జ్యోతి, మాజీ ఎంపీటీసీ భుక్య శంకర్, గ్రామ నాయకుడు భుక్య కిషన్ తదితరులు పాల్గొని భుక్య శ్రీవిద్యను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.క్రీడల్లో రాణిస్తున్న గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించేందుకు అవకాశం కలుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# లైసెన్సులు లేకుంటే టపాసుల విక్రయాలకు అనుమతి లేదు!

### ఊరికి దూరంగా దుకాణాలు ఏర్పాటు చేస్తేనే లైసెన్సులు..

### లేదంటే చట్టపరమైన చర్యలు

### ఫైర్ సేఫ్టీ ఎస్ఐ సుబ్బారామిరెడ్డి

**నేరేడుచర్ల అక్టోబర్ 19 ( తొలివార్త ):**నేరేడుచర్ల మున్సిపాలిటీలో లైసెన్సులు లేకుండా బాణసంచా విక్రయాలు జరుపుతున్న దుకాణాలపై ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఫైర్ సేఫ్టీ ఎస్ఐ సుబ్బారామిరెడ్డి తన సిబ్బందితో కలిసి దుకాణాలను పరిశీలించారు. లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయించకూడదని, నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన తర్వాతే విక్రయాలు జరపాలని దుకాణదారులకు సూచించినట్లు ఎస్ఐ తెలిపారు.

**ఊరికి దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాలి**

బాణసంచా దుకాణాలను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేస్తేనే లైసెన్సులు మంజూరు చేస్తామని ఎస్ఐ సుబ్బారామిరెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య దుకాణాలు



ఏర్పాటు చేసి టపాసులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజల భద్రతపై అధికారుల దృష్టి సారించాలి**

బాణసంచా విక్రయాల సమయంలో అగ్నిప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా




పాటించాల్సిన అవసరం ఉంది. లైసెన్సులు లేకుండానే దుకాణాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించిన నేపథ్యంలో, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు అనుమతులు లేకుండా విక్రయాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కాట్రేవు గ్రామంలో ఘనంగా విజయదశమి వేడుకలకు ఏర్పాట్లు

### రహదారికి ఇరువైపులా గడ్డి తొలగింపు

### గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫాం ల పంపిణి

### సర్పంచ్ బోయ మహేంద్రమణి-శరత్ కుమార్

**చౌటుప్పల్, అక్టోబర్ 19 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కాట్రేవు గ్రామంలో విజయదశమి,దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ బోయ మహేంద్రమణి శరత్ కుమార్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.విజయదశమి సందర్భంగా గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన గడ్డిని తొలగించి కటింగ్ పనులు చేయించారు.రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేయడంతో గ్రామానికి వచ్చి పోయే వాహనదారులకు,ప్రజలకు రాకపోకలు సులభతరం అయ్యాయి.అదేవిధంగా గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ చేతుల మీదుగా నూతన యూనిఫాంలను పంపిణీ చేశారు.విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా సర్పంచ్ అభినందించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని



నిర్వహించారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి ప్రభాకర్ రెడ్డి,వార్డు సభ్యులు సుర్కంటి రమాదేవి,సిద్ధల జంగమ్మ,బచ్చ రాజేందర్,గాలంక ఉమ,బోయ అంజయ్య,బొడిగె అన్నపూర్ణ,బొడిగె బిక్షం,కార్యదర్శి శివశంకర్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ





పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసిన

### ఏడుల్ల బయ్యారం నూతన ఎస్ఐ రఘు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):**ఏడుల్ల బయ్యారం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పూదరి రఘు, సోమవారం నాడు, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ని, మణుగూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పూదరి రఘుకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఎడుల్లబయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని, గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తూ యువత చెడు మార్గాలలో నడవకుండా వారిని మంచి మార్గాల్లో నడిపించే విధంగా గ్రామాలలో సభలు ఏర్పాటు చేస్తూ ప్రజల నుండి, మంచి పేరు సంపాదించాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా, ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే పాయం సూచించారు.

## కొణిజర్ల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి.

### సిపిఐ (ఎం)పార్టీ డిమాండ్.

### సిపిఐఎం నాయకులు కొప్పుల కృష్ణయ్య తాళ్లపల్లి కృష్ణ.




**కొణిజర్ల అక్టోబర్ 19 ( తొలివార్త ):** కొణిజర్ల మండలాన్ని తక్షణమే కరువు మండలాల జాబితాలో చేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐఎం కొణిజర్ల మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల ప్రత్యేక అధికారికి సిపిఐ ఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం నాయకులు కొప్పుల కృష్ణయ్య తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏలినీవో ప్రభావం వల్ల ఖమ్మం జిల్లాతో పాటు కొనిజర్ల మండలంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎన్ఎస్పి కార్యకర్త పరిధిలో ఉన్న ఈ మండలాలలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేశారని, అయితే వర్షాభావం వల్ల పత్తి పంట దారుణంగా దెబ్బతిన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి కేవలం రెండు నుండి మూడు కింటాలు దిగుబడి కూడా రాలేదని పోతా కాపు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. అలాగే రెండో పంటగా వరి వేద్దామంటే సాగునీరు లేక కేవలం 1000 ఎకరాల్లో మాత్రమే బోర్లు కింద నోట్లు వేశారని అవి కూడా ఆశాజనకంగా లేవని పేర్కొన్నారు. వర్షాలు లేకపోవడంతో మొక్కజొన్న పంట కూడా వేయలేదని చెరువులు కుంటల కింద వరి నాట్లు పడలేదని వివరించారు. కావున ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని కొనిజర్ల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని మండలంలోని రైతులను ముఖ్యంగా కౌలు రైతులను మరియు వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయినపల్లి శ్రీనివాసరావు తాతా వెంకయ్య లింగాల డేవిడ్ విజయరాజు ప్రకాశం వెంకటేశ్వర్లు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ సిఎంసీ అధికారుల నిర్లక్ష్యం... బౌరంపేట్ లో విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 19 ( తొలివార్త ):ప్రతి నిధి.** సంబంధిత అధికారులపై కేసు నమోదు చేయాలని బాధితులు దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. బౌరంపేట్ సింహపూరి కాలనీ లో చిన్నారెడ్డి అనే రైతు కు చెందిన గేదె మేత మేసి నీళ్లు తాగేందుకు వెళ్ళింది అక్కడ మున్సిపల్ స్ట్రీట్ లైట్స్ కు చెందిన విద్యుత్ వైర్ తెగి పడి ఉండటం తో గేదె కు విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందింది.స్థానికులు,గేదె యజమాని చిన్నారెడ్డి బౌరంపేట్ విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా వారు మాకేం సంబంధం లేదు ఆ వైర్ దుండిగల్ మున్సిపాలిటీ స్ట్రీట్ లైట్స్ కి సంబందించిన వైర్ మేము ఏమి చేయలేము అంటూ చేతులు ఏతేశారు.పత్తా లేని దుండిగల్ సిఎంసీ సిబ్బంది...పట్టించుకొని అధికారులు విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిందని తెలిసిన దుండిగల్ సర్కిల్ అధికారులు గాని సిబ్బంది గాని అటువైపు కన్నెత్తైనా చూడలేదని బిజెపి దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆరోపించారు. మూవ జీవి షాక్ తో చనిపోయిన కనీసం అధికారులు మానవత్వం చూపలేదని మండిపడ్డారు. దీంతో తానే స్థానికుల తో కలిసి జెసిబి ని తెప్పించి చనిపోయిన పాడి గేదెను అక్కడి నుంచి తరలించామని తెలిపారు. సీఎంసీ అధికారులను నిర్లక్ష్యమే మాజీవి ప్రాణం తీసింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గేదె స్థానంలో మనుషులు ఉంటే పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు మానవత్వం లేని అధికారుల పై దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధిత రైతు డిమాండ్ చేశారు.

## బతుకమ్మ, దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 19 ( తొలివార్త ):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు రంగారెడ్డి నగర్ డివిజన్ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకుని, మహిళలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలో పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు.అనంతరం గిరి నగర్ డివిజన్‌లో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీనివాస్ యాదవ్, ఆర్వ వెంకట్ రమణ, పింటు, శ్యామల, రామగిరి రాకేష్, రిజ్వాన్ కమిటీ సభ్యులు బాలరాజు, ఉపేందర్, పారిష వేణు, రమణ రెడ్డి, నాగన్న, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కి జన్మదిన వేడుకలలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 19 ( తొలివార్త ): ప్రతి నిధి** మన ప్రియతమ నాయకులు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. వారిని శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు,ఎస్సీ , ఎస్ టి ,ఎన్ ఎస్ యు ఐ , ఐ ఎన్ టి యు సి విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పూల కోసం వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):**బతుకమ్మ వేడుకలు సందర్భంగా, కుంటలో పూల కోసం వెళ్లిన లక్ష్మయ్య, చెరువు నీటిలో దిగి, లోతుకి వెళ్లడంతో ప్రమాదవశాత్తు, మృతి అశ్వాపురం మండల కేంద్రంలోని కాల్వ బజార్‌కు చెందిన కుర్సం లక్ష్మయ్య (57) ఆదివారం మధ్యాహ్నం భద్రయ్య, కుంట,లో, తామర పూలు సేకరించేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో చెరువులోకి దిగి పూలు కోస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయినట్లు బంధువులు తెలిపారు. లక్ష్మయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు, బంధువులు చెరువు పరిసరాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు చెరువులో వెతకగా, నీటిలోని చెట్ల తీగల మధ్య చిక్కుకున్న లక్ష్మయ్య మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు,కన్నీరుమున్నీరయ్యారు. ఈ సంఘటనతో కాల్వ బజార్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న, అశ్వాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం తర్వాత కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

# దుమ్ముగూడెం ఆనకట్టను సందర్శించి సీతమ్మ సాగర్ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు

**మంత్రి తుమ్మల ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపునకు తక్షణ చర్యలు చేపట్టాలి మంత్రి తుమ్మల, నాగేశ్వరరావు, తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పేర్కొన్నారు.మూడు జిల్లాల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ నీటిని పొదుపుగా వినియోగించాలి,నవంబర్ నుంచి సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేలా సన్నద్ధం కావాలి,నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి.. రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం అన్నారు,అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో మూడు జిల్లాల ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. సోమవారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మంత్రి దుమ్ముగూడెం ఆనకట్టను పరిశీలించి, నీటి నిల్వ పరిస్థితులు, భవిష్యత్తు అవసరాలు, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, దుమ్ముగూడెం ఆనకట్ట పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 0.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 0.5 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. గోదావరి నదిలో నీటి లభ్యత పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా సంరక్షించుకోవడం అత్యంత అవసరమన్నారు. దుమ్ముగూడెం ఆనకట్ట నుంచి మూడు జిల్లాలకు తాగునీరు అందించాల్సి ఉన్నందున, వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటి నిల్వ పెంపునకు,చర్యలు,చేపట్టాలని,స్పష్టం,చేశారు.ఆనకట్ట వద్ద సుమారు ఒక మీటరు ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి నీటి నిల్వను పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు ఇంజినీరింగ్ అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించి, పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజయదశమి పండుగ రోజైనా పనులకు ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి ప్రవాహం తగ్గకముందే పనులను పూర్తి చేసి, సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రయత్నాల ద్వారా ఒక టీఎంసీకి పైగా నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటే, రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చవచ్చని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్న ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవని పరిస్థితుల్లో వేసవిలో నీటి లభ్యతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగితే విద్యుత్ వినియోగం, డిమాండ్ కూడా పెరిగే అవకాశం ఉన్నందున నీరు, విద్యుత్ వనరుల నిర్వహణలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దుమ్ముగూడెం ఆనకట్టలో నిల్వ ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని మంత్రి తుమ్మల, స్పష్టం చేశారు. సమీపంలోని ప్రైవేటు జలవిద్యుత్ కేంద్రానికి నీటి వినియోగం విషయంలోనూ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రజలకు సరిపడా తాగునీరు అందుబాటులో ఉండేలా నిరంతరం నీటి నిల్వలను పర్యవేక్షించాలని, అవసరాలకు సరిపడా నీరు నిల్వ ఉన్నప్పుడు మాత్రమే మిగులు నీటిని ఇతర అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో ఇతర అవసరాలకు నీటి వినియోగాన్ని,నియంత్రించాలని ఆదేశించారు.నవంబర్ నుంచి సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు,ప్రారంభించేలా,ఏర్పాట్లు,సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ,వివిధ,అనుమతులు,న్యాయపరమైన అడ్డంకుల కారణంగా గత ఐదేళ్లుగా ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోందని వివరించారు. ఇటీవల సుప్రీంకోర్టు ద్వారా సంబంధిత న్యాయపరమైన అంశాల్లో పురోగతి సాధించామని, అవసరమైన అనుమతులు త్వరగా లభించేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రాజెక్టుకు అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన యంత్రాలు, సామగ్రి, సిబ్బంది, ఇతర వనరులను ముందుగానే సమకూర్చుకోవాలని సంబంధిత సంస్థకు సూచించారు. నవంబర్ నెల నుంచి సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేలా జిల్లా యంత్రాంగం, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపట్టే విధంగా ముందస్తు సన్నద్ధత పూర్తి చేయాలన్నారు. నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి,ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పంటల సాగుకు ఎకరానికి లక్ష నుంచి రెండు, మూడు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవసరమవుతున్న నేపథ్యంలో, పంట చేతికొచ్చే సమయంలో నీరు, విద్యుత్ లేదా భూగర్భ జలాల కొరత ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల సాగుకు ముందే నీటి లభ్యత, విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల పరిస్థితులను అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ వ్యవధిలో దిగుబడి, ఆదాయం పొందే అవకాశం ఉన్న కూరగాయలు, పప్పుదినుసులు వంటి పంటలను అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు. ఒకటి లేదా రెండు తడులతో పంట చేతికి వచ్చే అవకాశాలను పరిశీలించాలని, అధిక నీరు అవసరమయ్యే పంటల సాగు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా అధిక పెట్టుబడులతో పంటలు సాగుచేసి నష్టపోవడం కంటే, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం మేలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై తగిన సూచనలు అందించాలని ఆదేశించారు.నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారులు, అశ్వాపురం, మండల తహసిల్దార్ సూర్యప్రకాష్ ఎంపీడీవో ముత్యాలరావు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాజీ ఎంపీపీ ఊసా అనిల్ కుమార్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, మండల నాయకులు,గాదె వెంకటరెడ్డి, తూము పెద్ద వీర రాఘవులు మాజీ సర్పంచులు కాక రాములు బట్ట సత్యనారాయణ, నాయకులు,తెల్లం వీరభద్రం,వేముల విజయ్,లంక మాల కొండలరావు, బచ్చు,వెంకటరమణ ఆవుల రవి మట్ట వీరభద్ర రెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ యువ నేత బొంగు మనోజ్ గౌడ్



**చౌటుప్పల్, అక్టోబర్ 19 ( తొలివార్త ):** తెలంగాణ గౌడ యువజన సంఘం (టీజీవైయస్) యాదాద్రి-భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు బొంగు మనోజ్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన అనంతరం తొలిసారిగా మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పూల బొకే అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మనోజ్ గౌడ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బొంగు మనోజ్ గౌడ్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడిగా చురుకుగా పనిచేస్తున్నారని,అనేక సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో గౌడ సామాజిక కార్యక్రమాల్లో ముందుంటూ యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి,గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నారని,జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని అన్నారు.అనంతరం బొంగు మనోజ్ గౌడ్ మాట్లాడుతూ..నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన టీజీవైయస్ రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వారి ఆశీస్సులతో ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి మండలం,ప్రతి గ్రామంలో టీజీవైయస్ కమిటీలను బలోపేతం చేస్తానని తెలిపారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ నుండి బిఆర్ఎస్ పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తానని, గౌడ జాతి ఆత్మగౌరవం,గీత కార్మికుల సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చౌటుప్పల్ మున్సిపాలి టీలో గౌడ యువతను పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందిస్తానని ,బి. ఆర్.ఎస్ హయాంలోనే గౌడ కులస్తులకు అనేక సంక్షేమ పథకాలు అందాయని ,వాటిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, చౌటుప్పల్ మున్సిపాలిటీ గౌడ సంఘ పెద్దలు,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆకుతోట బావి తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ధరావత్ పాండు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



**భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని ఆకుతోట బావి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ధరావత్ పాండు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పాండు నాయక్ పార్టీ బలోపేతానికి అందించిన సేవలను గుర్తించిన గ్రామ పార్టీ శ్రేణులు ఆయనను గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జంగయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ పాండు నాయక్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చుక్కస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు లచ్చిరాం, మురళి నాయక్, బాబురావు, రమేష్, నానం కృష్ణ, కేతావత్ రాజు నాయక్, లకావత్ సురేష్, కేతావత్ పాండు, మచ్చ నవీన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్ట లక్ష్మీపురం బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న

**మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత**





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 19 ( తొలివార్త ):** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ శివారు గుట్ట లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికైన బతుకమ్మ వేడుకల్లో బూర్గంపాడు మండల మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కామరెడ్డి శ్రీలత మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ ఎన్నో సంవత్సరాల నుంచి పెద్దలు మహిళలు పిల్లలు ఆనందంగా ఉత్సవాలు పాల్గొంటూ ఉంటారని ఈ పండగ వల్ల తెలుగింటి ఆడపడుచులకు ఎంతో మేలు జరుగుతుందని శ్రీలత కొనియాడారు. ఈ పండగ వల్ల పిల్లలు మహిళలు ఆటపాటలతో ఆనందంగా గడుపుతూ ఉంటారు ఈ తొమ్మిది రోజులు. ఈ బతుకమ్మ వేడుక ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కామిరెడ్డి శ్రీలత తో పాటు ఊరి పెద్దలు మడకం కన్నయ్య, పాయం సురేష్, కారం నరసింహారావు, మడకం రాజు, పాయం నాగమణి, గొగ్గలి సుజాత, పాయం భద్రమ్మ, మెండి రజిని ఇంకా మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం సానుభూతిపరుడు ఆవల సత్యనారాయణ మృతి.

**నివాళులర్పించిన వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం.**



**వైరా అక్టోబర్ 19 ( తొలివార్త ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగల పాడు గ్రామానికి చెందిన సిపిఐఎం పార్టీ సానుభూతిపరుడు వంట మాస్టర్ ఆవల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. సమాచారం తెలియగానే సిపిఐఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ ఆవల సత్యనారాయణ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు సిపిఐఎం వైరా డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ మని నాయకులు మల్లంపాటి రామారావు భూమా నరసింహారావు కొంగర సుధాకర్ షేక్ నాగుల్ పాషా కామినేని రవి వాసిరెడ్డి విద్యాసాగర్ రావు ఇమ్మడి సుధీర్ మోటపోతుల వెంకటేశ్వర్లు మల్లెల మహేష్ ఇమిడి వీరభద్రం పార్టీ సభ్యులు సానుభూతిపరులు బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.

# పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





**భువనగిరి అక్టోబర్ 19 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సతీమణి కిరణ్ జ్యోతితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించడంతో పెద్ద చెరువు పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతిబింబంగా నిలిచే ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి పెద్ద చెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి, రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల, వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ గా నియమితులైన కాకరాములు,కి శుభాకాంక్షలు తెలిపిన

**అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోనీ, గొందిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాక రాములు కు పినపాక నియోజకవర్గం పరిధిలో, నీ, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కు, నూతన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా, కాక రాములు నియమితులైన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో, రాములు, చేసిన సేవలను గుర్తించిన, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,కు మరియు మంత్రులు వ్యవసాయ మార్కెట్ శాఖ తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ల, కు భద్రాది కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్,పార్టీ,కార్యదర్శి,ఓరుగంటి బిక్షమయ్య,మరియు సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మల్లెల మడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు తూము పెద్ద వీర రాఘవులు బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గొందిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాక రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ గా, నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బూర్గంపాడు మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ కాకారాములు, నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువలతో సన్మానించి, అభినందనలు శుభాకాంక్షలు, వారు తెలిపారు.

# డి.నాగారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మలను అందంగా అలంకరించిన మహిళలకు చీరల బహుకరణ**

**సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**





**చౌటుప్పల్, అక్టోబర్ 19 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రామ సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.బతుకమ్మ పండుగ సంప్రదాయాన్ని,తెలంగాణ సంస్కృతిని చాటుతూ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను,అందంగా అలంకరించిన మహిళలకు సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా చీరలను బహుకరించి,సద్దుల బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,యువతులు,గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అపోలో మెడికల్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన

**డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, సీఐ నాగబాబు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** మణుగూరు, పట్టణ కేంద్రంలోని అపోలో మెడికల్ షాపులో... అనుమతి లేకుండా అధిక మోతాదులో డ్రగ్ కి సంబంధించిన విక్రయాలు జరపడాన్ని పిర్యాదు మేరకు తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్వినీ, నార్కోటిక్ డ్రగ్ కి సంబంధించిన మందులు ఉంటే ఏ వైద్యుడు ఓపి స్లిప్పు మేరకు మందులు ఇచ్చారు అధిక మోతాదులు ఇవ్వడానికి కారణాలు అడిగి తెలుసుకుని వివరాలు సేకరించారు. ఈ అపోలో మెడికల్, షాపు లో తనిఖీలు నిర్వహించిన కార్యక్రమంలో మణుగూరు సి ఐ నాగబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు పాల్గొన్న

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** భద్రాచల నియోజకవర్గంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ (పెద్ద బతుకమ్మ) ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ పూల పండుగ చివరి రోజున భద్రాచలం పట్టణం భక్తిశ్రద్ధలు, కోలాటాల నడుమ సంబరాల్లో మునిగిపోయింది. ఈ ముగింపు వేడుకల్లో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆయన సతీమణి ప్రవీణ, ముఖ్య అతిథిలు, గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు ఎమ్మెల్యే, తెలిపారు. ~ట్టణంలోని వివిధ కాలనీలలో మహిళలు రంగురంగుల పూలతో భారీగా అలంకరించిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, దంపతులు మరియు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, దంపతులు, మహిళలను ఉత్సాహపరుస్తూ, వారితో కలిసి స్వయంగా బతుకమ్మ ఆట ఆడి, ఉత్సాహంగా స్టెప్పులు వేశారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పట్టణ ప్రజలతో కలిసి, బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని మహిళా కాంగ్రెస్ నాయకురాలతో పట్టణ ప్రజలతో మమేకమై డాన్స్ చేయడంతో అక్కడ ఉన్న మహిళలు, చిన్నారులు ఎంతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో మండల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లరేపాకలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**వలిగొండ, అక్టోబర్ 19 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఒకచోట ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సమూహంగా చేరి పాటలు పాడుతూ చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. వేడుకల అనంతరం మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కందుల కమలమ్మ, యాదమ్మ, లక్ష్మి, సుమలత, రాములమ్మ, ఉక్కుర్తి యాదమ్మ, సుక్క నిర్మల, మమత తదితర మహిళలు పాల్గొన్నారు.

# అహోబిలంలో అగ్నిప్రమాదం

5 బొమ్మల దుకాణాలు, కూల్‌డ్రింక్స్ షాపు, 2 హోటళ్లు దగ్ధం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అహోబిలం పోలీస్ అవుట్‌పోస్టు వెనక ఉన్న దుకాణాల్లో మంటలు చెలరేగాయి

మంటలు క్షణాల్లో పక్కన ఉన్న ఆట వస్తువులు, బొమ్మల దుకాణాలకు వ్యాపించాయి.



నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆరు దుకాణాలు పూర్తిగా బూడిదయ్యాయి. బాధితులు లబోదిబోమంటూ ఏడుస్తున్నారు. ఈ ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.ప్రధాన ఆలయ మార్గంలో ప్రమాదం: దిగువ అహోబిలం ప్రధాన ఆలయానికి ఎదురుగా ఉన్న బీగల ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అర్ధరాత్రి వేళ మంటలు వేగంగా వ్యాపించడంతో మూడు బొమ్మల దుకాణాలు, ఒక కూల్‌డ్రింక్స్ షాపు, రెండు హోటళ్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.లక్షల ఆస్తి నష్టం --లబోదిబోమంటున్న బాధితులు: ఈ ప్రమాదంలో సుమారు రూ.20 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు అంచనా వేస్తున్నారు. దసరా ఉత్సవాల వేళ వ్యాపారాల కోసం తెచ్చిపెట్టుకున్న సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతి కావడంతో వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరుమున్నీరవుతున్నారు.సకాలంలో స్పందించడంతో తప్పిన పెను ప్రమాదం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కొన్ని బొమ్మల దుకాణాలలో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వ్యాపించి, చివరికి ఒక కూల్‌డ్రింక్స్ దుకాణం, రెండు బొమ్మల దుకాణాలు, రెండు హోటళ్లను పూర్తిగా దహించివేశాయి. అటుగా వెళుతున్న స్థానికులు, సమీపంలోని అవుట్‌పోస్ట్‌కు చెందిన పోలీసు సిబ్బంది మంటలను గమనించారు. వారు భోజనశాలల్లో ఒకదానిలో నిద్రిస్తున్న ఐదుగురిని అప్రమత్తం చేసి, గ్యాస్ సిలిండర్లను సురక్షిత ప్రాంతానికి తరలించగలిగారు, తద్వారా ఒక పెద్ద పెను ప్రమాదాన్ని నివారించారు. లేదంటే నష్టం మరింత తీవ్రంగా ఉండేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, పూర్తి నష్టం వివరాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# పురపోరులో వైసీపీకి అభ్యర్థుల కరవు

8 చోట్ల చైర్మన్ పీఠాలు ఏకగ్రీవం

వైసీపీ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఖాయమైన కూటమి అభ్యర్థుల గెలుపు

పుంగనూరు, రాయచోటి, కమలాపురం వంటి చోట్ల కూడా వైసీపీకి అభ్యర్థుల కరవు

388 వార్డుల్లో నామినేషన్లు వేయని వైసీపీ



ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పురపాలక ఎన్నికల్లో అధికార కూటమికి పలుచోట్ల పోటీ లేకుండా పోయింది. రాష్ట్రంలోని ఎనిమిది పురపాలక సంఘాల్లో చైర్మన్ పదవులకు ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ అభ్యర్థులను నిలబెట్టకపోవడంతో, ఆ స్థానాలు అధికార కూటమికి ఏకగ్రీవం కానున్నాయి.ప్రకాశం జిల్లాలోని దర్శి, పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, గురజాల నగర పంచాయతీలతో పాటు, వైఎస్ఆర్ కడప జిల్లాలోని యర్రగుంట్ల, మైదుకూరు, కమలాపురం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, పుంగనూరు మున్సిపాలిటీల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతాల్లో కేవలం కూటమి అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ పదవులన్నీ అధికారికంగా ఏకగ్రీవమైనట్లు ప్రకటిస్తారు.మరోవైపు, జమ్మలమడుగు, అనంతపురం జిల్లాలోని గూటిలో వైసీపీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించినప్పటికీ వారు నామినేషన్లు వేయలేదు. జమ్మలమడుగు స్థానానికి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి భార్య పేరును ఖరారు చేసినప్పటికీ, ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. అక్కడ కొందరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేయగా, వారు కూడా ఉపసంహరించుకుంటే ఆ సీట్లు కూడా ఏకగ్రీవమయ్యే అవకాశం ఉంది.వైసీపీ కంచుకోటలుగా భావించే పులివెందుల, పుంగనూరు, కమలాపురం వంటి ప్రాంతాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి నెలకొంది. తొలిదశలో 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో ఆదివారం రాత్రి నాటికి 388కి పైగా వార్డులలో వైసీపీ తరపున ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

# నామమాత్రంగా కొత్త ఓట్ల దరఖాస్తులు

ములుగులో 751 మాత్రమే

తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగానే ఉంది

అయితే అత్యధికంగా హైదరాబాద్, అత్యల్పంగా ములుగులో దరఖాస్తులు అందాయి



తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. 'సర్'లో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటన చేసింది. అయితే ఇవన్నీ అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కావని తెలుస్తోంది. అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపారు.రాష్ట్రంలో 'సర్' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే, వారిని తొలగించారని రాజకీయ పార్టీలు ఆరోపించాయి.ఏఎస్‌డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అయితే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయనేది గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు అందాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్‌డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే.ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులు తిరస్కరించారు. మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారిని నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. సర్‌లో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా 39,101 దరఖాస్తులు హైదరాబాద్‌లో అందగా, అత్యల్పంగా 751 దరఖాస్తులు ములుగులో అందాయి.

# పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు

భారీగా ఎస్ఐల బదిలీ

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీ

పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పాలనాపరమైన మార్పులు

లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం

బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సజ్జనార్ ఆదేశం

ఒకేచోట ఎక్కువకాలం పనిచేస్తున్న వారిని బదిలీ చేసినట్లు వెల్లడి




హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# తీవ్రమవుతున్న ఎల్‌నినో ప్రభావం

రాష్ట్రంలో ఎడారిగా మారిన వేలాది చెరువులు

ఎల్‌నినో ప్రభావం అంతకంతకూ పెరిగిపోతోంది

తెలంగాణలోని సింహభాగం చెరువులు ఎండిపోయి ఎడారిని తలపిస్తున్నాయి

వీటిపై ఆధారపడి వేసిన పంటలు బీళ్లుగా మారాయి

తాజా సమాచారం ప్రకారం 331 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తోంది



ఎల్‌నినో ప్రభావం పెరగడంతో తెలంగాణలోని సాగునీటి చెరువులు పూర్తిగా ఎండిపోయి దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. తీవ్ర వర్షాభావం, వర్షానికి వర్షానికి మధ్య సుదీర్ఘ అంతరం (డ్రైస్పెల్స్) ఉండటంతో ఈ ఏడాది ఖరీఫ్ పంటలను తలకిందులు చేశాయి. చెరువులు ఎండిపోవడంతో ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందడం లేదు. అలాగే బోరుబావుల్లోనూ భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. ఫలితంగా వీటిపై ఆధారపడి నాటిన వరి పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో ప్రస్తుతం ఇదే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి.రాష్ట్రంలో ఈ వానాకాలంలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. ఈ కరవు ప్రభావం కీలక రంగాలపై కనిపిస్తోంది. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కరవు తీవ్రతను అంచనా వేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ శాఖ, వ్యవసాయ శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖలు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అంచనా వేస్తున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం 331 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తోంది.ఉత్తర తెలంగాణలోని జిల్లాలతో పోలిస్తే, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో కరవు పరిస్థితులు మరింత తీవ్రంగా ఉన్నాయి. ప్రధానంగా నల్గొండ, జోగులాంబ గద్వాల, వనపర్తి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అంతటా కరవు ఛాయలు అలముకున్నాయి. ఈ జిల్లాలో సాగునీటి చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. ఎండల ధాటికి వాగులు, వంకల్లో ఉన్న ఊట నీరు కూడా ఆవిరైపోతోంది.రాష్ట్రంలో అధికారికంగా గుర్తించిన 21,500 సాగునీటి చెరువులున్నాయి. అయితే ప్రస్తుతం వీటిలో కేవలం 550 చెరువుల్లో మాత్రమే నీరు ఉంది. ఈ చెరువుల మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 253.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అందులో 93.51 టీఎంసీల నీరుంది. అంటే పూర్తి సామర్థ్యంలో కేవలం 36.8 శాతం మాత్రమే ఉంది. మిగిలి ఉన్న నీటిలో ఎక్కువ భాగం ఆయకట్టు ప్రాంతాలకు విడుదల చేయడానికి అవసరమైన కనీస మట్టం కంటే దిగువకే ఉన్నాయి. దీంతో ఉన్న కొద్దిపాటి నీళ్లు కూడా వ్యవసాయానికి ఉపయోగపడని దుస్థితి నెలకొంది.మహబూబ్‌నగర్ జిల్లాలో 331 చెరువులకు గాను 8 మాత్రమే నిండుగా ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న 105 చెరువుల్లో మూడింటిలో మాత్రమే పూర్తిగా నీళ్లున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 97 చెరువులు, జయశంకర్ భూపాలపల్లిలో 367, వరంగల్ రూరల్ ప్రాంతాల్లో 351 చెరువులు ఉండగా, వీటిలో కేవలం నాలుగేసి చెరువుల చొప్పున మాత్రమే నిండుగా ఉన్నాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో 649 గాను 5 చెరువుల్లో మాత్రమే నిండుగా నీరుంది. వనపర్తిలో 222, వికారాబాద్‌లోనూ 310 చెరువుల్లో ఆరేసి చెరువులు నిండుగా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న 275 చెరువుల్లో కేవలం 7 మాత్రమే పూర్తిగా నిండాయి.

## శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో సప్త సతి చండీయాగం

ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ న్యాయవాది మరియు కార్యదర్శి డీకే రాజేష్ కార్యదర్శి సభ్యులు



**నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్, అక్టోబర్ 19 ( తొలివార్త ):** ఈరోజు శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ ఆలయంలో పెద్ద ఎత్తున సప్త సత్తి చండీయాగం జరగబడినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) కార్యదర్శి డీకే రాజేష్ మరియు కార్యవర్గ సభ్యులు మరియు గుండర్స్ సత్యం పంతులు మరియు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## భద్రాచలంలో గంజాయి సేవించిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసిన

సిఐ సట్ల రాజు




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 19 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణంలోని గోదావరి కరకట్ట దిగువన రెడ్డి సత్రం సమీపంలో గంజాయి సేవించినట్లు అనుమానిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ వి. సతీష్ బృందం అనుమానాస్పదంగా కనిపించిన యువకులను పరీక్షించగా, గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించారు.జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ సూచనలతో, టౌన్ సీఐ ఎస్. రాజు పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగుతుందని సీఐ తెలిపారు. గంజాయికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జనరల్ కోచ్‌లు లేవు, మమ్మల్ని పట్టించుకోండి సారూ!

పండగ వేళ ప్రయాణికుల అవస్థలు

పండుగ వేళ దక్షిణ మధ్య రైల్వే ఏసీ కోచ్‌లకే ప్రాధాన్యమిస్తోంది

దీంతో స్వగ్రామాలకు చేరుకునేందుకు పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు



పండుగ వేళల్లో సొంతూళ్లకు ప్రయాణమంటే అందరికీ ఇష్టమే. అయితే హైదరాబాద్‌లో ఉంటున్న పేద, దిగువ మధ్యతరగతి వారికి ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. దీనికి ప్రధాన కారణం పండగ వేళల్లో ఆర్టీసీ, ఇతర ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణించాలంటే అధిక ఛార్జీలను భరించాల్సి వస్తోంది. దీంతో వీరంతా రైల్వే పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే రైల్వే మాత్రం జనరల్ కోచ్‌ల సంఖ్య పెంచకపోవడంతో వీరంతా స్వగ్రామాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు.దసరా పండుగ సందర్భంగా నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ల నుంచి బయలుదేరే రైళ్లలో ఏసీ కోచ్‌లకు దక్షిణ మధ్య రైల్వే అధిక ప్రాధాన్యత ఇచ్చింది. జనరల్ కోచ్‌ల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో సామాన్య ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నగరవాసులు ఈ పండుగ కోసం తమ సొంత ఊళ్లకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీలతో పోలిస్తే రైలు టిక్కెట్ ధర చాలా తక్కువగా ఉండటంతో, సామాన్య ప్రజలు రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతున్నారు. పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమ కుటుంబాలతో కలిసి జనరల్ కోచ్‌లలో ప్రయాణిస్తారు. ఇది వారికి ఆర్థికంగా సహాయపడుతుంది. అయినప్పటికీ, రైల్వే మాత్రం వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు.నగరంలోని సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, నగర శివారు ప్రాంతాల్లోని చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్ల నుంచి ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రధాన రైళ్ల కోచ్‌లను పరిశీలిస్తే సామాన్య ప్రయాణికులకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తున్నారో స్పష్టమవుతుంది. గతంలో జనరల్, స్లీపర్ బోగీలు ఎక్కువగా ఉండేవి, అయితే క్రమేణా వాటి స్థానంలో ఏసీ బోగీలను తీసుకొస్తున్నారు.ఏసీ, స్లీపర్ ఛార్జీలతో పోలిస్తే జనరల్ టిక్కెట్ ధరలు సామాన్య, పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ఈ కారణంగా, సామాన్యులకు అందుబాటులో ఉండేలా రైల్వే పెద్ద సంఖ్యలో జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. సామాన్య, పేద ప్రయాణికులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఎక్స్‌ప్రెస్‌లో 4 జనరల్ కోచ్‌లు ఉండాలని రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కారణంగా అత్యవసర పరిస్థితిలో ప్రతి రైలులో నాలుగు జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేశారు.

# గుమ్మడికాయ చేసే మేలెంతో తెలుసా

## గుమ్మడికాయలో పోషకాలు అనేకం

## ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్ని లాభాలు ఉన్నాయంటున్న నిపుణులు



గుమ్మడికాయ అనగానే హల్వా, పప్పు, సాంబార్, వడియాలు, సూప్ చేసుకోవడానికో ఉపయోగిస్తాం. కానీ, దీనివల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇందులో మినరల్స్, విటమిన్స్, ఫైబర్ అధికంగా ఉంటాయని చెబుతున్నారు. ఈ క్రమంలో గుమ్మడికాయ వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!

**కంటి ఆరోగ్యం :** క్యారెట్లు, ఆకుకూరలు, చిలగడదుంపల్లో మాదిరిగానే గుమ్మడికాయలోనూ బీటా కెరొటిన్ పుష్కలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే ఇది శరీరంలోకి చేరుకున్న తర్వాత విటమిన్ ఏ రూపంలోకి మారిపోతుందని అధ్యయనం పేర్కొంది. విటమిన్ దృష్టిని కాపాడటానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి , ఆరోగ్యకరమైన చర్మం, ఎముకలను నిర్వహించడానికి, కణాల పెరుగుదల, విభజనను నియంత్రించడానికి సహాయపడుతుందని తెలిపింది. ఇది గుండె జబ్బులు, కొన్ని క్యాన్సర్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని చెబుతుంది. అరకప్పు గుమ్మడి ముక్కలతోనే మనకు రోజుకు అవసరమైన విటమిన్ ఏ లభిస్తుందని సూచిస్తున్నారు.

**క్యాన్సర్ నివారణ :** గుమ్మడికాయ గింజల్లో డయాబెటిస్ నిరోధక, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో గుమ్మడికాయ గింజలలో లభించే జింక్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, సెలీనియం మూలకాలు వాటిని పోషక శక్తి కేంద్రంగా, ఆర్థరైటిస్, వాపు, ప్రోస్టేట్ క్యాన్సర్‌లకు నివారణగా పనిచేస్తుందని అధ్యయనం పేర్కొంది.

**హైబీపీ అదుపులో :** గుమ్మడికాయలోని పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటుని అదుపులోకి తీసుకొస్తుందంటున్నారు నిపుణులు. తద్వారా పక్షవాతం, గుండె సమస్యలు తగ్గుముఖం పడతాయని చెబుతున్నారు. అంతేకాదు, ఎముక సాంద్రత కూడా మెరుగవుతుందట. గుమ్మడికాయ గింజలలో లభించే అధిక మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాల వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, అధిక రక్త చక్కెర ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఱఅఅఎ అధ్యయనం పేర్కొంది.

**బరువు నియంత్రణ :** గుమ్మడిలో ఫైబర్ అధికంగా, కేలరీలు తక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో తయారు చేసిన ఆహార పదార్థాలను కొద్దిగా తీసుకున్నా వెంటనే కడుపు నిండిన భావన కలుగుతుందని పేర్కొంటున్నారు. ఫలితంగా, బరువు నియంత్రణలో ఉంటుందని, డైట్‌లో ఉన్నవారూ దీన్ని తినొచ్చని సూచిస్తున్నారు. అలాగే, మలబద్ధకం కూడా దూరమవుతుందని తెలియజేస్తున్నారు.

**మంచి నిద్ర :** గుమ్మడి గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో అమ్లం ఉంటుందట. ఇది శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్ వంటి నిద్ర హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పడుకునే ముందు కొన్ని గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత పెరుగుతుందని సూచిస్తున్నారు.

**రోగనిరోధక శక్తి బలోపేతం :** రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలు గుమ్మడిలో పుష్కలంగా ఉంటాయి. ఈ క్రమంలో బీటా కెరొటిన్‌తో పాటు విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, ఫోలేట్ కూడా గుమ్మడిలో ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఫలితంగా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జలుబు, ఫ్లూపై పోరాడే శక్తి శరీరానికి లభిస్తుందని చెబుతున్నారు.

**అందానికీ మంచివట! :** గుమ్మడిలో ఉండే విటమిన్ సి కొలాజెన్‌ను ఉత్పత్తి చేసేందుకు తోడ్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది సూర్యుడి యూవీ కిరణాల నుంచి కాపాడుతుందని తెలియజేస్తున్నారు. గుమ్మడికాయ తినడం ఆరోగ్యానికి మంచిదే, కానీ అలర్జీ ఉన్నవారు తీసుకోకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. అతిగా తీసుకున్నా శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుందని హెచ్చరిస్తున్నారు. క్యాండీలు, కేక్, ఫిల్లింగ్స్‌లోనూ గుమ్మడికాయని వాడతారని, అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని సూచిస్తున్నారు.

# విస్తరిస్తున్న కడుపు క్యాన్సర్ లక్షణాలు వెల్లడించిన నిపుణులు



ఎసిడిటీ, గ్యాస్ బాధల్ని మనం చాలాసార్లు పెద్దగా పట్టించుకోము. ఏదో ఒక యాంటాసిడ్ మాత్ర వేసుకుంటాము. అయితే, ఇవే బాధలు దీర్ఘకాలికంగా కొనసాగుతుండటం, వీటికి తోడు తరచూ పొట్టలో నొప్పి, బరువు తగ్గడం, మలంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తుంటే నిర్లక్ష్యం చేయొద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి లక్షణాల వెనుక ఒక్కోసారి ప్రమాదకర క్యాన్సర్లు దాగి ఉండే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో కడుపు క్యాన్సర్ సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!కడుపు క్యాన్సర్‌ను గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. కడుపులో క్యాన్సర్ కణాలు పెరగడం ప్రారంభించినప్పుడు ఇది సంభవిస్తుంది. ఇది కడుపులోని ఏ భాగంలోనైనా రావచ్చు. అయితే, చాలా సందర్భాలలో, కడుపు ప్రధాన భాగంలో ఇది కనిపిస్తుందంటున్నారు నిపుణులు. ఈ వ్యాధి సాధారణంగా నెమ్మదిగా మొదలవుతాయి. దీని ప్రారంభ సంకేతాలు ఎసిడిటీ, అజీర్ణం లేదా అప్పుడప్పుడు వచ్చే కడుపు నొప్పి వంటి సాధారణ జీర్ణక్రియ సమస్యలను పోలి ఉండటం వల్ల దీనిని గుర్తించడం చాలా కష్టం. అయితే, హెచ్చరిక సంకేతాలను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స ఫలితాలు మెరుగుపడతాయంటున్నారు నిపుణులు.

**నిరంతర అజీర్ణం :** ఉదర పై భాగంలో స్వల్పంగా ఎసిడిటీ లేదా మంట కలగడం సాధారణం. అయితే, ఇది పదేపదే లేదా నిరంతరం వస్తున్నప్పుడు, అది కడుపు క్యాన్సర్ సంకేతం కావచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సాధారణంగా మంట లేదా అసౌకర్యమనేది బొడ్డు పైన అనిపిస్తుందట. సాధారణ యాంటాసిడ్లు లేదా జీవనశైలి మార్పులతో ఇది తగ్గకపోవచ్చుట. ఎటువంటి స్పష్టమైన కారణం లేనప్పటికీ, ఈ రకమైన అజీర్ణం వారాల పాటు లేదా నెలల తరబడి మళ్లీ మళ్లీ వస్తూ ఉంటుంది.

**కడుపు నిండినట్లు అనిపించడం :** తక్కువ పరిమాణంలో ఆహారం తీసుకున్నప్పటికీ, కడుపు నిండినట్లు అనిపిస్తుందని అష్ట్రం.బని అధ్యయనం పేర్కొంది. కడుపు విపరీతంగా నిండిపోయినట్లు, బిగుతుగా లేదా బరువుగా అనిపించడం వల్ల వ్యక్తి భోజనం మధ్యలోనే తినడం ఆపేయవచ్చంటున్నారు నిపుణులు. కడుపు పై భాగం లేదా మధ్య భాగంలో గడ్డ పెరగడం వల్ల ఇలా అనిపిస్తుందని చెబుతున్నారు.

**కారణం లేకుండా బరువు తగ్గడం :** డైటింగ్ లేదా వ్యాయామం చేయకుండానే బరువు తగ్గడం ఆందోళకరమైన విషయం. కడుపు క్యాన్సర్‌లో గడ్డలు అనేవి జీర్ణక్రియకు, పోషకాల శోషణకు అడ్డుపడటం వల్ల క్రమంగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇది ఆకలిని కూడా తగ్గిస్తుందట. దీనివల్ల వ్యక్తి తక్కువగా తినొచ్చు. శరీరం క్యాలరీలను, పోషకాలను సమర్థవంతంగా గ్రహించలేకపోవచ్చుట. ఇది శరీరం కృశించిపోవడానికి, బలహీనతకు, కండరాల క్షీణతకు దారితీస్తుందట.

**నిరంతర కడుపు నొప్పి లేదా అసౌకర్యం :** కడుపు పైభాగంలో మొండిగా, నిరంతరంగా వచ్చే నొప్పి లేదా అసౌకర్యం మరొక ముఖ్యమైన సంకేతమని ఎవ్వవతీష్ట్రముశ్రీష్ట్ర.జఱఎ.స్త్రశీజ. అధ్యయనం పేర్కొంది. తిన్న ఆహారం సరిపడక అప్పుడప్పుడు వచ్చే కడుపు నొప్పిలా కాకుండా, ఈ నొప్పి తగ్గకుండా వస్తుందట. అలాగే, కాలక్రమేణా నెమ్మదిగా తీవ్రమవుతుందట. ఇది సాధారణంగా బొడ్డుకు సరిగ్గా పై భాగంలో అనిపిస్తుందని చెబుతున్నారు. ఈ నొప్పి గడ్డ వల్ల గానీ, కడుపు లోపలి పొరపై పుండ్లు ఏర్పడటం వల్ల గానీ లేదా సమీపంలోని ఇతర అవయవాలపై ఒత్తిడి పడటం వల్ల గానీ రావచ్చు. కొన్నిసార్లు ఈ నొప్పి రాత్రి సమయాల్లో లేదా భోజనం చేసిన తర్వాత మరింత ఎక్కువగా అనిపిస్తుందట.

**వికారం, వాంతులు :** తరచుగా వికారం అనిపించడం లేదా భోజనం చేసిన తర్వాత పదేపదే వాంతులు కావడం కడుపులో సమస్య ఉన్నదనడానికి సంకేతం కావచ్చని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఱఅఅఎ అధ్యయనం పేర్కొంది. కడుపు క్యాన్సర్ ఉన్న కొన్ని సందర్భాల్లో, గడ్డ ఉదర ద్వారం వద్ద అడ్డుపడటం వల్ల పదేపదే వాంతులు అవుతాయని చెబుతున్నారు

**నల్లటి లేదా తారు రంగు మల విసర్జన లేదా మలంలో రక్తం :** నల్లగా, తారు రంగులో ఉండే మలం అనేది కడుపుతో సహా జీర్ణవ్యవస్థ పైభాగంలో రక్తస్రావం జరుగుతోందనడానికి సంకేతమంటున్నారు నిపుణులు. రక్తం ప్రేగుల గుండా ప్రయాణించేటప్పుడు నల్లగా మారుతుంది, ఇది కడుపులోని గడ్డ వల్ల కలిగే పుండును సూచిస్తుంది. కొన్నిసార్లు ఈ రక్తస్రావం చాలా నెమ్మదిగా జరిగి బయటకు స్పష్టంగా కనిపించకపోవచ్చు, కానీ ఇది రక్తహీనతకు దారితీస్తుంది. దీనివల్ల చర్మం పాలిపోవడం, బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు. మలంలో రక్తం నేరుగా కనిపించడం కూడా ఒక ప్రమాదకరమైన హెచ్చరిక సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రోటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రోటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రోటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రోటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రోటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రోటీన్ చాలా అవసరం. అయితే ప్రోటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.శరీరంలో ప్రోటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రోటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రోటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రోటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రోటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.ప్రోటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రోటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రోటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.కొన్ని ఆహారాల్లో ప్రోటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రోటీన్ ఉంటుంది.ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీస్కుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# బరువు తగ్గాలంటే రాత్రిపూట అన్నం మానేయాల్సిందేనా?

## రాత్రి అన్నం తినడం వల్ల మాత్రమే బరువు పెరగరంటున్న నిపుణులు

## రోజువారీ కేలరీల సమతుల్యత కీలకమని సూచన

## అన్నం మోతాదుపై దృష్టి పెట్టాలని సలహా

## పప్పు, పనీర్, చికెన్ వంటి ప్రొటీన్ వనరులతో అన్నం తినాలని సూచన

## రాత్రి అన్నాన్ని పూర్తిగా మానాల్సిన అవసరం లేదంటున్న నిపుణులు



బరువు తగ్గాలని అనుకున్న వెంటనే చాలామందికి గుర్తొచ్చే మొదటి నియమం.. “రాత్రిపూట అన్నం మానేయాలి”. అన్నం తింటే బరువు పెరుగుతామని, ముఖ్యంగా రాత్రివేళ తిన్న అన్నం కొవ్వుగా మారుతుందని చాలామంది నమ్ముతుంటారు. దీంతో డిన్నర్‌లో అన్నానికి బదులుగా రొట్టె, సలాడ్ లేదా మరేదైనా తినడం మొదలుపెడతారు. కానీ నిజంగా రాత్రి అన్నం తినడమే బరువు పెరగడానికి కారణమా? నిపుణులు ఏం చెబుతున్నారు?

రాత్రి అన్నం తింటే బరువు పెరుగుతారా?

పోషకాహార నిపుణురాలు రూపాలి దత్తా ప్రకారం.. రాత్రిపూట అన్నం తినడం ఒక్కటే బరువు పెరగడానికి కారణం కాదు. రోజంతా మనం తీసుకునే కేలరీలు, ఖర్చు చేసే కేలరీల మధ్య ఉండే సమతుల్యతే బరువు నిర్వహణలో కీలకం. మన శరీరం ఖర్చు చేసే దానికంటే తక్కువ కేలరీలు తీసుకుంటే.. రాత్రి భోజనంలో అన్నం ఉన్నంత మాత్రాన బరువు పెరగదు.

### అయితే ఎంత అన్నం తినాలి?

అన్నం తినొద్దని చెప్పడం కంటే మోతాదుపై దృష్టి పెట్టడం ముఖ్యమని రూపాలి దత్తా సూచిస్తున్నారు. ఒక భోజనంలో అర కప్పు నుంచి ఒక కప్పు వరకు వండిన అన్నం తీసుకోవచ్చు. అయితే అన్నాన్ని ఒక్కటే తినకుండా పప్పు, పనీర్, చికెన్ వంటి ప్రొటీన్ ఆహారాలతో పాటు కూరగాయలు చేర్చుకోవడం మంచిదని ఆమె చెబుతున్నారు. ఇలా అన్నం, ప్రొటీన్, కూరగాయలతో భోజనం చేసుకుంటే.. ఆహారం మరింత సమతుల్యంగా ఉంటుంది.సింగిల్ పాలిష్, చేతితో దంచిన బియ్యాన్ని ఎంచుకుంటే మేలు. రాత్రి అన్నం తినేవారు.. భోజనానికి, నిద్రకు మధ్య సుమారు రెండు గంటల విరామం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచిస్తున్నారు. ముఖ్యంగా అన్నం ఎంత తింటున్నామనేది ముఖ్యం.. అతిగా తినకపోవడం కీలకం.అంతేకాదు.. అందరికీ ఒకటే రకం బియ్యం సరిపోతుందని చెప్పలేం. మన ప్రాంతంలో సాధారణంగా లభించే బియ్యాన్ని తీసుకుంటూ.. దాన్ని సమతుల్యమైన భోజనంలో భాగం చేసుకోవచ్చని సూచిస్తున్నారు.

### అన్నమా.. రొట్టెనా?

బరువు తగ్గాలని అనుకునేవాళ్లు చాలామంది అన్నానికి బదులుగా రొట్టె తినడం మొదలుపెడతారు. కానీ పోషకాహార నిపుణుల ప్రకారం.. అన్నం, రొట్టెల్లో ఒకటే తప్పనిసరిగా ఎంచుకోవాల్సిన అవసరం లేదు.ఎవరికి ఏది సులభంగా జీర్ణమవుతుంది? మొత్తం భోజనంలో మిగతా ఆహారం ఎలా ఉంది? అనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అన్నం తింటున్నారా? రొట్టె తింటున్నారా? అన్నదానికంటే.. మోతాదును నియంత్రించడం, భోజనంలో పోషకాలు ఉండేలా చూసుకోవడం ముఖ్యమని సూచిస్తున్నారు.

### మరి బరువు తగ్గాలంటే ఏం చేయాలి?

నిపుణుల సూచనలను చూస్తే.. బరువు తగ్గడం కోసం రాత్రిపూట అన్నాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని స్పష్టమవుతోంది. ఎంత తింటున్నారు? దేనితో కలిపి తింటున్నారు? రోజంతా తీసుకునే ఆహారం ఎలా ఉంది? అనేదే ముఖ్యం.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఇదే

# కిలో రూ.2 లక్షల పైనే!

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యంగా కుంకుమ పువ్వు

## అర కిలో కుంకుమ పువ్వు కోసం సుమారు 75,000 పువ్వులు అవసరం

## పువ్వుల నుంచి దారాలను పూర్తిగా చేతితోనే వేరు చేయాల్సి ఉంటుంది

## ప్రతి పువ్వు నుంచి కేవలం మూడు ఎర్రటి దారాలు మాత్రమే లభిస్తాయి

## ప్రపంచంలో అతిపెద్ద కుంకుమ పువ్వు ఉత్పత్తిదారు ఇరాన్



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యంగా కుంకుమ పువ్వుకు గుర్తింపు ఉంది. బంగారం వలె తూకంతో విక్రయించే దీని ధర అంత అధికంగా ఉండటానికి ప్రధాన కారణం, దాని సేకరణలో ఉండే తీవ్రమైన శ్రమ, అత్యల్ప దిగుబడి. ఈ కుంకుమ పువ్వు గ్రాము ధర రూ.200 నుంచి ఆ పైనే ఉంటుంది. కిలో సుమారు రూ.2 లక్షలకు పైనే ఉంటుంది.‘క్రోకస్ సాటివస్’ అనే ఊదా రంగు పుష్పం నుండి కుంకుమ పువ్వును సేకరిస్తారు. ప్రతి పుష్పం మధ్యలో కేవలం మూడు సున్నితమైన ఎర్రటి పోగులు (కీలాగ్రాలు) మాత్రమే ఉంటాయి. వీటిని మాత్రమే సుగంధ ద్రవ్యంగా వినియోగిస్తారు. ఈ పోగులను పువ్వుల నుండి వేరు చేసే ప్రక్రియ పూర్తిగా చేతితోనే సాధ్యమవుతుంది. ఈ సున్నితమైన పని కోసం నేటికీ ఎటువంటి సమర్థవంతమైన యంత్రాలు అందుబాటులోకి రాలేదు.కుంకుమ పువ్వు దిగుబడి అత్యల్పంగా ఉండటమే దాని విపరీతమైన ధరకు ప్రధాన కారణం. ఒక పౌండ్ (సుమారు 450 గ్రాములు) స్వచ్ఛమైన కుంకుమ పువ్వును ఉత్పత్తి చేయడానికి దాదాపు 75,000 పుష్పాలు అవసరమవుతాయి. వేల సంఖ్యలో ఉన్న పూలను చేతితో కోసి, వాటి నుండి ఆ సూక్ష్మమైన పోగులను అత్యంత జాగ్రత్తగా వేరు చేయడానికి ఎంతో సమయం, శ్రమ వెచ్చించాల్సి ఉంటుంది.విశిష్టమైన రుచి, సువాసన, రంగు కోసం దీనిని వివిధ రకాల బిర్యానీలు, స్పానిష్ పాయెల్లా, మొరాకన్ ట్యాగిన్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ వంటకాలలో విరివిగా ఉపయోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఇరాన్ దేశం అత్యధికంగా కుంకుమ పువ్వును ఉత్పత్తి చేస్తుండగా, స్పెయిన్, ఫ్రాన్స్, ఇటలీ, భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ దీనిని సాగు చేస్తున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే, ఒక పువ్వు నుండి కేవలం మూడు పోగులు మాత్రమే లభించడం, సేకరణ ప్రక్రియ పూర్తిగా మానవ శ్రమపైనే ఆధారపడటం వల్లే కుంకుమ పువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యంగా నిలిచింది.

# ప్రైవేట్ బ్యాంకుల ఫలితాలు ఎలా ఉన్నాయంటే..!




ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో దేశంలోని మూడు అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులు మిశ్రమ పనితీరును కనబరిచాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బలమైన ఆదాయ వృద్ధిని నమోదు చేయగా, బ్యాంక్ మార్జిన్ ఒత్తిళ్లు, నాయకత్వ మార్పును అధిగమించింది. యాక్సిస్ బ్యాంక్ మెరుగైన ఆస్తి నాణ్యతతో పాటు లాభంలో గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. బ్రోకరేజీలు ఈ మూడు స్టాక్‌లపై సానుకూలంగా ఉన్నాయి. నువామా ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ ప్రతి దానిపై 'బై' రేటింగ్‌ను కొనసాగిస్తోంది. అయితే రుణ వృద్ధి, లాభదాయకత, మార్జిన్ ధోరణులలోని తేడాలు పెట్టుబడిదారుల ఎంపికలను ప్రభావితం చేయవచ్చని పేర్కొంది. 27 రెండవ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ స్టాండ్‌అలోన్ నికర లాభం గతేడాదితో పోలిస్తే 20.1 శాతం పెరిగి రూ.14,843 కోట్లకు చేరినట్లు నివేదించింది. బలమైన రుణ వృద్ధి మద్దతుతో నికర వడ్డీ ఆదాయం 17.7% పెరిగి రూ.25,339 కోట్లకు చేరగా, నికర వడ్డీ మార్జిన్ వరుసగా 12 బేసిస్ పాయింట్లు తగ్గి 4.18%కి చేరింది. నువమా ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్, ఐసిఐసిఐ బ్యాంక్‌పై తన 'బై' రేటింగ్‌ను కొనసాగిస్తూ రూ.1,850 టార్గెట్ ధరను నిర్దేశించింది. ఈ బ్రోకరేజ్ సంస్థ సంవత్సరానికి 30 శాతం, త్రైమాసికానికి 12% రుణ వృద్ధిని హైలైట్ చేసింది. విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంట్ డిపాజిట్లను మినహాయించిన తర్వాత కూడా ఈ వృద్ధి బలంగానే ఉందని పేర్కొంది. తక్కువ నిర్వహణ ఖర్చులు, కేటాయింపులు, నువమా అంచనాల కంటే 7% అధిక లాభాన్ని అందించడంలో బ్యాంకుకు సహాయపడ్డాయి. హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. త్వరలో అందుబాటులోకి డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు..! హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ స్టాండ్‌అలోన్ నికర లాభం గతేడాదితో పోలిస్తే 4.7 శాతం పెరిగి రూ.19,510 కోట్లకు చేరిందని నివేదించింది. కాగా ఆర్జించే ఆస్తులపై నికర వడ్డీ మార్జిన్ వరుసగా ఎనిమిది బేసిస్ పాయింట్లు తగ్గి 3.32%కి చేరింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి గత త్రైమాసికంలోని 1.17 శాతం నుంచి 1.11 శాతానికి మెరుగుపడింది. ఇది ఆస్తుల నాణ్యత మెరుగుపడిందని సూచిస్తుంది. ఈ బ్యాంకు నాయకత్వ మార్పుకు కూడా సిద్ధమవుతోంది. అనూప్ బాగ్చి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. యాజమాన్య స్థిరత్వం, మార్జిన్ల పునరుద్ధరణ, వృద్ధిని కొనసాగించగల బ్యాంకు సామర్థ్యంపై పెట్టుబడిదారులు దృష్టి సారించిన సమయంలో ఆయన నియామకం జరిగింది. నువమా ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ 950 లక్ష్య ధరతో తన 'బై' రేటింగ్‌ను కొనసాగించింది. సిస్టమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ రీసెర్చ్ కూడా తన 'బై' రేటింగ్‌ను 875 లక్ష్య ధరతో యథాతథంగా కొనసాగించింది. యాక్సిస్ బ్యాంక్ 27 రెండవ త్రైమాసికంలో స్టాండ్‌అలోన్ నికర లాభంలో వార్షిక ప్రాతిపదికన 37.6% పెరుగుదలను నమోదు చేసి రూ.7,003 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ ఆదాయం 12 శాతం పెరిగి రూ.15,371 కోట్లకు చేరగా, నికర వడ్డీ మార్జిన్ 3.36% వద్ద నిలిచింది. నిర్వహణ లాభం 6% పెరిగి రూ.11,083 కోట్లకు చేరింది. నువమ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ రూ.1,650 లక్ష్య ధరతో తన 'కొనుగోలు' రేటింగ్‌ను కొనసాగించింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# గుడ్ న్యూస్.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచిన సుందరం ఫైనాన్స్..!




బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ అయిన సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ వివిధ కాలపరిమితుల గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ సవరించిన రేట్లు అక్టోబర్ 16, 2026 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ సంస్థ ఒక సంవత్సరం డిపాజిట్లపై వడ్డీ రేట్లను 30 బేసిస్ పాయింట్లు, రెండు, మూడు సంవత్సరాల డిపాజిట్లపై 25 బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపు సాధారణ డిపాజిటర్లు, సీనియర్ సిటిజన్లు వర్తిస్తుంది. సాధారణ డిపాజిటర్ల కోసం ఒక సంవత్సరం డిపాజిట్లపై వడ్డీ రేటును సంవత్సరానికి 6.70 శాతం నుంచి 7 శాతానికి పెంచగా రెండు, మూడు సంవత్సరాల డిపాజిట్ రేట్లు చెరో 25 బేసిస్ పాయింట్లు పెరిగాయి. సీనియర్ సిటిజన్లు సాధారణ డిపాజిటర్ల కంటే అధిక రేట్లను పొందడం కొనసాగిస్తారు. మూడు సంవత్సరాల డిపాజిట్లపై వడ్డీ రేటు ఇప్పుడు సంవత్సరానికి 8 శాతానికి చేరుకుంది. సుందరం ఫైనాన్స్ రూ.6,088 కోట్ల డిపాజిట్ బేస్‌ను కలిగి ఉంది. వంటి క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీల నుంచి స్థిరమైన దృక్పథంతో రేటింగ్‌లను పొందింది. ఇది దాని డిపాజిట్లకు అత్యధిక స్థాయి భద్రతను సూచిస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అక్టోబర్ 7న రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.25% నుంచి 5.50%కి చేర్చిన నేపథ్యంలో సుందరం ఫైనాన్స్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 2023 తర్వాత రెపో రేటును ఇలా పెంచడం ఇదే మొదటిసారి. వాహనదారులకు బిగ్ షాక్.. నవంబర్‌లో పెట్రోల్ ధరల పెంపు.. ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ సంచలన నివేదిక.. రెపో రేటు పెంపు వల్ల బ్యాంకులు సెంట్రల్ బ్యాంక్ నుంచి రుణం తీసుకునే వ్యయం పెరుగుతుంది. తద్వారా ఇది ఆర్థిక వ్యవస్థ అంతటా రుణ, డిపాజిట్ రేట్లను ప్రభావితం చేయగలదు. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు నిధుల వ్యయాలను నిర్వహించడానికి, డిపాజిట్లను ఆకర్షించడానికి, మార్కెట్లో పోటీగా నిలవడానికి తమ రేట్లను సవరించడం చేయవచ్చు. అయితే డిపాజిట్ రేట్లపై రెపో రేటు మార్పు ప్రభావం ఎల్లప్పుడూ తక్షణమే లేదా వివిధ కంపెనీలు లేదా బ్యాంకులలో ఒకే విధంగా ఉండదు. ఏదైనా సవరణ సమయం, పరిధి ఒక సంస్థ ద్రవ్య లభ్యత స్థితి, నిధుల అవసరాలు, పోటీ వ్యూహం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. సీనియర్ సిటిజన్లు మూడేళ్ల డిపాజిట్లపై సంవత్సరానికి 8 శాతం వరకు వడ్డీ రేట్లకు అర్హులు. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ 'ఇతర వనరుల నుంచి ఆదాయం' కింద పన్ను పరిధిలోకి వస్తుంది. డిపాజిటర్ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయానికి కలుపుతారు. వర్తించే ఆదాయపు పన్ను శ్లాబ్ తుది పన్ను బాధ్యతను నిర్ధారిస్తుంది. వడ్డీ వర్తించే పరిమితిని మించినప్పుడు బ్యాంకులు మూలం వద్ద పన్ను మినహాయించవచ్చు. బ్యాంకు డిపాజిట్ల కోసం ఒక ఆర్థిక సంవత్సరంలో సీనియర్ సిటిజన్లు కాని వారికి ఈ పరిమితి రూ.50,000 మరియు సీనియర్ సిటిజన్లకు రూ.1 లక్షగా ఉంటుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# అప్పర్ సర్క్యూట్లు కొడుతున్న హైదరాబాద్ స్మాల్ క్యాప్ స్టాక్..!



స్పైస్ లాంజ్ ఫుడ్ వర్క్స్ షేర్లు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందిస్తోంది. పలు సెషన్లలో అప్పర్ సర్క్యూట్‌ను తాకిన తర్వాత జూలై 16, గురువారం నాడు కూడా అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అమెరికన్ క్విక్ సర్వీస్ రెస్టారెంట్ అయిన వింగ్ జోన్ కోసం కంపెనీ ప్రత్యేక మాస్టర్ ఫ్రాంచైజీ హక్కులను పొందిన తర్వాత ఈ వరుస అప్పర్ సర్క్యూట్‌లు తాకుతున్నాయి. జూలై 16, గురువారం మధ్యాహ్నం 2:11 గంటలకు, స్పైస్ లాంజ్ ఫుడ్ వర్క్స్ షేరు ధర బీఎస్‌ఈలో ఒక్కో షేరుకు రూ. 26.61 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. దీని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1,814.61 కోట్లుగా ఉంది. బుధవారం కూడా ఈ స్టాక్ బీఎస్‌ఈలో ఒక్కో షేరుకు రూ. 25.36 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. అమెరికా చెందిన క్విక్ సర్వీస్ రెస్టారెంట్ ఫ్రాంచైజీ అయిన వింగ్ జోన్ విస్తరణ వెనుక ఇప్పుడు స్పైస్ లాంజ్ ఫుడ్ వర్క్స్ ప్రధాన చోదక శక్తిగా మారనుంది. ఈ ఫ్రాంచైజీ దాని ప్రసిద్ధ ఘాటైన చికెన్ ఫ్లేవర్లు, సిగ్నేచర్ సాస్‌లు, ప్రీమియం-నాణ్యత ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. స్పైస్ లాంజ్ ఫుడ్ వర్క్స్ లిమిటెడ్, ఘాటైన చికెన్ రుచులు, ప్రత్యేకమైన సాస్‌లు, ప్రీమియం-నాణ్యత ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అమెరికన్ క్విక్ సర్వీస్ రెస్టారెంట్ బ్రాండ్ అయిన వింగ్ జోన్ ప్రత్యేక మాస్టర్ ఫ్రాంచైజీ హక్కులను దక్కించుకుంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ, వింగ్ జోన్ కోసం ప్రత్యేక మాస్టర్ ఫ్రాంచైజీని పొందింది. భారతదేశంలో బ్రాండ్ అభివృద్ధికి, అలాగే భారతదేశంలోని వివిధ నగరాల్లో తమ ఉనికిని విస్తరించడానికి నాయకత్వం ఉపయోగపడనుంది. వచ్చే వారమే భారత దేశ అతి పెద్ద ఐపీఓ.. గ్రే మార్కెట్‌లో ప్రీమియంలో ట్రేడవుతోన్న షేర్లు..! వింగ్ జోన్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఫాస్ట్-క్యాజువల్ రెస్టారెంట్ బ్రాండ్‌గా స్థిరపడిందన జూలై 15, బుధవారం నాడు స్పైస్ లాంజ్ దీూజుకి జారీ చేసిన ఫైలింగ్ తెలిపింది. ప్రీమియం చికెన్ బ్రాండ్‌లకు పెరుగుతున్న డిమాండ్, ప్రపంచవ్యాప్త ఆహార అనుభవాల పట్ల పెరుగుతున్న ప్రాధాన్యత వంటి వాటి ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి భారత మార్కెట్ కంపెనీకి సహాయపడనుంది. ఈ భాగస్వామ్యం మా దీర్ఘకాలిక వృద్ధి వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని కంపెనీ ఛైర్‌పర్సన్ డైరెక్టర్ మోహన్ బాబు కర్జెలా అన్నారు. ఈ స్టాక్ గురువారం, జూలై 16న అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. నవంబర్ 24, 2025న బీఎస్‌ఈ లో దీని షేర్ ధర 52 వారాల గరిష్ట స్థాయి అయిన రూ. 72.2కి చేరుకుంది. మే 20, 2026న బీఎస్‌ఈలో ఈ స్టాక్ 52 వారాల కనిష్ట స్థాయి అయిన రూ. 16.21కి పడిపోయింది. స్పైస్ లాంజ్ ఫుడ్ వర్క్స్ స్టాక్ రిటర్న్ ఆన్ ఈక్విటీ 0.26%గా ఉంది. 2026లో ఇప్పటివరకు ఈ స్టాక్ 30.87% ప్రతికూల రాబడిని ఇచ్చింది. అయితే, గత రెండేళ్లలో ఇది దాదాపు 485% మేర పెరిగింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# వచ్చే వారమే భారత దేశ అతి పెద్ద ఐపీఓ.. గ్రే మార్కెట్‌లో ప్రీమియంలో ట్రేడవుతోన్న షేర్లు




అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న జియో ఐపీఓ వచ్చే వారం రాబోతుంది. ఈ ఐపీఓకు దాదాపు 2.5 లక్షల కోట్ల నిధుల సమీకరణకు హామీలు లభించినట్లు సమాచారం. పబ్లిక్ ఇష్యూకు ముందు ప్రధాన అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల బలమైన ఆసక్తి కనిపిస్తోంది. సావరిన్ వెల్త్ ఫండ్స్, అలియాంజ్, బ్లాక్‌రాక్ వంటి ప్రముఖ ఆస్తి నిర్వాహకులతో సహా అంతర్జాతీయ పెట్టుబడిదారులు, రూ.30,188 కోట్ల ఈ ఆఫరింగ్‌లోని యాంకర్ బుక్‌లో పాల్గొనడానికి ఆసక్తి చూపినట్లు తెలిసింది. ఈ ఐపీఓ భారతదేశ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలిచే అవకాశం ఉంది. మీడియా నివేదికల ప్రకారం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్‌తో సహా దేశీయ సంస్థలు కూడా పెట్టుబడి పెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. యాంకర్ కేటాయింపుపై ఆసక్తి చూపుతున్న ఇతర పెట్టుబడిదారులలో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఫిడిలిటీ, నార్వే గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, న్యూ వరల్డ్ ఫండ్ ఇంక్ మరియు స్మాల్‌క్యాప్ వరల్డ్ ఫండ్ ఇంక్ ఉన్నట్లు సమాచారం. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ నేటి గ్రే మార్కెట్ ప్రీమియం, ం235గా ఉంది. ఐపీఓ ధరల శ్రేణి గరిష్ట స్థాయిని, గ్రే మార్కెట్‌లోని ప్రస్తుత ప్రీమియంను పరిగణనలోకి తీసుకుంటే జియో ప్లాట్‌ఫామ్స్ షేరు అంచనా లిస్టింగ్ ధర ఒక్కో షేరుకు రూ.1,354 లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. ఇది ఐపీఓ ధర కంటే 21% ఎక్కువ. గత 15 సెషన్లలో ఐపీఓ జీఎంపీ ఒక స్పష్టమైన ధోరణిని ఏర్పరచకుండా, వివిధ స్థాయిల మధ్య మారుతూ హెచ్చుతగ్గులకు లోనైంది. రూ.100 లోపు కొనుగోలు చేయాల్సిన స్టాక్స్ ఇవేనా..! జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.1,065-రూ.1,119 మధ్య నిర్ణయించారు. పెట్టుబడిదారులు కనీసం 12 షేర్లకు, ఆ తర్వాత 12 షేర్ల గుణిజాలలో బిడ్ చేయాల్సి ఉంటుంది. రిజర్వ్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకునే అర్హులైన ఉద్యోగులకు ఒక్కో షేరుపై రూ.54 తగ్గింపు లభిస్తుంది. పబ్లిక్ ఇష్యూ అక్టోబర్ 21న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమై, అక్టోబర్ 23న ముగుస్తుంది. కాగా, యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ విండో అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ ఆఫరింగ్‌లో ఆఫర్-ఫర్-సేల్ భాగం లేకుండా, గరిష్టంగా 27 కోట్ల ఈక్విటీ షేర్ల ఫ్రెష్ ఇష్యూ ఉంటుంది. కంపెనీ అర్హులైన రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటాదారుల కోసం రూ.2,500 కోట్ల వరకు, అర్హులైన ఉద్యోగుల కోసం రూ.500 కోట్ల వరకు వాటాలను కేటాయించింది. దీంతో మొత్తం రిజర్వేషన్ రూ.3,000 కోట్లకు చేరింది. అక్టోబర్ 14 నాటికి పబ్లిక్‌గా లిస్ట్ చేయబడిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను కలిగి ఉన్న వ్యక్తులు, ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న అర్హతా ప్రమాణాలు, వర్తించే నిబంధనలకు లోబడి, వాటాదారుల కోటా కింద దరఖాస్తు చేసుకోవచ్చు. ఉద్యోగుల కోటా అర్హులైన జియో ప్లాట్‌ఫామ్స్ ఉద్యోగులకు అందుబాటులో ఉంటుంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ద్వారా వచ్చిన నిధులలో కొంత భాగాన్ని తన అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌లో ఉన్న రూ.27,500 కోట్ల వరకు రుణాలను ముందుగానే చెల్లించడానికి ఉపయోగించాలని భావిస్తోంది. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కేటాయించనుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే.

# ట్యాంక్ ఫుల్ చేస్తే 1400 కి.మీ. ప్రయాణం.. వచ్చేసింది రెనో 'డస్టర్' హైబ్రిడ్



భారత ఆటోమొబైల్ మార్కెట్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెనో డస్టర్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎట్టకేలకు విడుదలైంది. 2026 డస్టర్ లైనప్‌లో భాగంగా 'డస్టర్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఇ-టెక్ 160' పేరుతో ఈ కొత్త మోడల్‌ను రెనో ఇండియా లాంచ్ చేసింది. దీని ప్రారంభ ఎక్స్-షోరూం ధరను రూ.16.99 లక్షలుగా నిర్ణయించారు. అత్యుత్తమ మైలేజ్, శక్తివంతమైన ఇంజిన్‌తో ఈ కారు మిడ్-సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో టొయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్, మారుతి సుజుకి గ్రాండ్ విటారా/విక్టోరిస్ వంటి మోడళ్లకు గట్టిపోటీ ఇవ్వనుంది.ఇంజిన్, పెర్ఫార్మెన్స్ వివరాలుఈ కొత్త డస్టర్ హైబ్రిడ్‌లో 1.8 లీటర్ల నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో పాటు రెండు ఎలక్ట్రిక్ మోటార్లు (జనరేటర్, ట్రాక్షన్ మోటార్) అమర్చారు. ఈ పెట్రోల్ ఇంజిన్ 108 ఎచ్‌పీ పవర్, 172 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఎలక్ట్రిక్ మోటార్లతో కలిపి ఈ సిస్టమ్ మొత్తం 158 ఎచ్‌పీ పవర్, 208 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఇందులో 1.4 కెడబ్ల్యూహెచ్ సామర్థ్యం గల బ్యాటరీ ప్యాక్‌ను ఉపయోగించారు. ఈ కారు కేవలం 9.61 సెకన్లలో 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది.

## మైలేజ్, రేంజ్ ముఖ్యాంశాలు

స్ట్రాంగ్ హైబ్రిడ్ టెక్నాలజీ కారణంగా ఈ కారు మైలేజ్ విషయంలో సంచలనం సృష్టిస్తోంది. సర్టిఫికేషన్ ప్రకారం, ఇది లీటర్‌కు 29 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుందని కంపెనీ ప్రకటించింది. ఒక్కసారి ట్యాంక్ ఫుల్ చేస్తే సుమారు 1,400 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని రెనో తెలిపింది. నగరాల్లోని ట్రాఫిక్‌లో దాదాపు 80% ప్రయాణాన్ని పూర్తిగా ఎలక్ట్రిక్ (ఈవీ) మోడ్‌లోనే పూర్తి చేయగలదని పేర్కొంది. ఇది వినియోగదారులకు ఇంధన ఖర్చును గణనీయంగా తగ్గిస్తుంది.

## వేరియంట్లు, ధరల వివరాలు

రెనో డస్టర్ స్ట్రాంగ్ హైబ్రిడ్ మూడు వేరియంట్లలో అందుబాటులో ఉంది. వాటి ఎక్స్-షోరూం ధరలు ఈ విధంగా ఉన్నాయి ఎవల్యూషన్: రూ. 16.99 లక్షలు టెక్నో: రూ. 18.99 లక్షలు ఎమోషన్: రూ. 19.49 లక్షలుభారత మార్కెట్లో తమ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు రెనో చేపట్టిన 'ఫ్యూచర్ రెడీ' ప్రణాళికలో భాగంగా ఈ కొత్త మోడల్‌ను తీసుకొచ్చింది. ఈ కారు రాకతో దేశంలో స్ట్రాంగ్-హైబ్రిడ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీ మరింత రసవత్తరంగా మారింది.

# భారత్ మహిళల బ్యాటింగ్‌కు జింబాబ్వే కెప్టెన్ ఫిదా.. 'మాస్టర్‌క్లాస్' అంటూ ప్రశంసలు!



భారత మహిళల జట్టు బ్యాటింగ్ ధాటికి జింబాబ్వే కెప్టెన్ జోసెఫిన్ ఎన్‌కోమో ముగ్ధురాలైంది. భారత బ్యాటర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసించింది. ఆదివారం జరిగిన రెండో టీ20లో భారత్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సొంతం చేసుకుంది.జింబాబ్వే తొలుత 102 పరుగులకే పరిమితమైంది. లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన, షెఫాలీ వర్మ విరుచుకుపడ్డారు. తొలి వికెట్‌కు కేవలం 47 బంతుల్లోనే 96 పరుగులు జోడించారు. షెఫాలీ 25 బంతుల్లో 55 పరుగులు చేయగా.. మంధాన 25 బంతుల్లో 47 పరుగులతో అజేయంగా నిలిచింది.'భారత జట్టు బ్యాటింగ్ అద్భుతంగా ఉంది. మేం చూస్తూ నేర్చుకోవాల్సి వచ్చింది. ఇలాంటి ఆటను ప్రత్యక్షంగా చూడటం మంచి అనుభవం' అని ఎన్‌కోమో మ్యాచ్ అనంతరం పేర్కొంది. భారత బ్యాటర్ల ఆట నుంచి పాఠాలు నేర్చుకొని, తదుపరి మ్యాచ్‌లో మెరుగ్గా ఆడతామని తెలిపింది.ఈ మ్యాచ్‌లో షెఫాలీ మరో రికార్డు సాధించింది. 2026లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 900కు పైగా పరుగులు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. ఆమె ఖాతాలో ప్రస్తుతం 922 పరుగులున్నాయి. మరోవైపు షెఫాలీ, మంధాన జోడీ ఈ ఏడాది టీ20ల్లో ఒక వికెట్‌కు వెయ్యికి పైగా పరుగులు చేసిన తొలి జంటగా రికార్డు సృష్టించింది.జింబాబ్వే బ్యాటర్లు మాత్రం పవర్‌ప్లేలో తడబడ్డారు. తొలి ఆరు ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 20 పరుగులే చేశారు. ఈ క్రమంలో 29 డాట్ బాల్స్ ఆడారు. తదుపరి మ్యాచ్‌లో పవర్‌ప్లేలో మంచి ఆరంభం సాధించడమే లక్ష్యమని ఎన్‌కోమో చెప్పింది.

# 102 ఏళ్లలో ఇదే తొలిసారి... దక్షిణాఫ్రికా జట్టులో అరుదైన రికార్డు!



టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఓ అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు 102 ఏళ్ల తర్వాత ఒక చారిత్రక రికార్డును పునరావృతం చేసింది. ఆస్ట్రేలియాతో గెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా తుది జట్టులో ఏకంగా 8 మంది ఆటగాళ్లు 30 ఏళు పైబడిన వారే ఉండటం విశేషం. ఇంతకుముందు 1924లో ప్రొటీస్ జట్టులో ఇలాంటి కూర్పు కనిపించింది. శతాబ్ద కాలం తర్వాత మళ్లీ అదే సీన్ రిపీట్ కావడం క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆదివారం ప్రారంభమైన ఈ టెస్టు మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. తొలి రోజు కేవలం 12.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. డర్బన్‌లో జరిగిన తొలి టెస్టులో 214 పరుగుల తేడాతో ఓటమిపాలైన దక్షిణాఫ్రికా... రెండో టెస్టు కోసం జట్టులో మూడు మార్పులు చేసింది. 30 ఏళ్ల మార్క్వెస్ అకర్‌మన్‌కు అరంగేట్రం అవకాశం ఇవ్వగా, కగిసో రబడ, మాథ్యూ బ్రీట్జ్కేలను తిరిగి జట్టులోకి తీసుకుంది. ఈ మార్పుల వల్లే తుది జట్టులో 30 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 8కి చేరింది.దక్షిణాఫ్రికా జట్టులో స్పిన్నర్ సైమన్ హార్మర్ (37) అత్యంత పెద్ద వయస్కుడు కాగా, ఆల్‌రౌండర్ మార్కో జాన్సెన్ (26) అత్యంత పిన్న వయస్కుడు. మరోవైపు, ప్రత్యర్థి ఆస్ట్రేలియా జట్టులో అయితే తుది జట్టులోని 11 మంది ఆటగాళ్లు 30 ఏళ్లు పైబడిన వారే కావడం మరో విశేషం. అనుభవానికే పెద్దపీట వేస్తూ ఆసీస్ బరిలోకి దిగింది. ఆ జట్టులో మాట్ రెన్‌షా (30) అత్యంత చిన్నవాడు కాగా, స్టీవ్ స్మిత్, స్కాట్ బోలాండ్ (37) సీనియర్ ఆటగాళ్లుగా ఉన్నారు.మొత్తం మీద ఈ టెస్టులో ఇరు జట్లలో కలిపి 19 మంది ఆటగాళ్లు 30 ఏళ్లకు పైబడిన వారే బరిలోకి దిగారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇంతమంది సీనియర్ ఆటగాళ్లు ఆడటం ఇది రెండోసారి మాత్రమే. 1926లో ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో 20 మంది 30 ఏళ్లు పైబడిన ఆటగాళ్లు ఆడారు. ఇక ప్రస్తుత మ్యాచ్ విషయానికొస్తే, తొలి రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 20 పరుగులు చేసింది. రెండు వికెట్లనూ స్కాట్ బోలాండ్ పడగొట్టాడు.



# అమెరికాలో హిస్టారికల్ వరల్డ్ ప్రీమియర్

దేశమంతా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. నితీశ్ తివారీ రూపొందిస్తున్న ఈ వెండితెర ఇతిహాసంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దాదాపుగా మూడువేల కోట్ల నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం దీపావళి కానుకగా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో మేకర్స్ వరల్డ్ ప్రీమియర్‌కు సిద్ధమవుతున్నారు. ఈ నెల 27న సాయంత్రం అమెరికా లాస్ ఎంజెల్స్‌లోని అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లో ఉన్న డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో ఈ సినిమా వరల్డ్ ప్రీమియర్ జరుగనున్నది. ఆహ్వానం ఉన్నవారికి మాత్రమే ప్రవేశం కల్పించే ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్ ప్రముఖుల, దర్శకులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిథులు, పలువురు ప్రపంచ సినీ ప్రముఖులు హాజరుకానున్నారు. ఎన్నో అంతర్జాతీయ కార్యక్రమాలకు, ఆస్కార్ వేడుకలకు వేదికగా నిలిచిన అకాడమీ మ్యూజియంలో 'రామాయణ' ప్రీమియర్ జరుగనుండటం భారతీయ సినీచరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టమని మేకర్స్ చెబుతున్నారు. 945మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉన్న ఈ థియేటర్‌లో 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమా స్ర్కీనింగ్ జరుగనున్నది. ఇక ఈ ఫ్రాంచైజీకి చెందిన రెండో భాగం వచ్చే ఏడాది దీపావళికి రానున్న విషయం తెలిసిందే.

# రివార్డులతోపాటు అవార్డులూ సాధించే సినిమా



నరేశ్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసం జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాత. ఇటీవలే విడుదలైన ఈ సినిమా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని నిర్వహించారు. చిత్ర కథానాయిక అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ 'ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. గట్స్, ప్యాషన్ ఉన్న ఇలాంటి టీమ్ ఉంటేనే, ఈ తరహా విజయాలు సాధ్యమవుతాయి. నేను కమర్షియల్ సినిమాలతోపాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తుండటం వల్ల ప్రేక్షకులకు వినోదంతో పాటు మంచి సందేశం కూడా ఇవ్వగలుతున్నా. వినోదం, సందేశం రెండూ ఉన్న సినిమా 'క్రేజీకల్యాణం" అని పేర్కొన్నారు. దసరా పండక్కి రక్తపాతాలతో కూడిన సినిమాలతోపాటు రక్తసంబంధాల కథల్ని కూడా చూస్తామని ప్రేక్షకులు రుజువు చేశారని, భావోద్వేగాలతో ప్రతి తెలుగువాడినీ కలిపే సినిమా ఇదని, రివార్డ్సతోపాటు ఈ సినిమా అవార్డులను కూడా సాధిస్తుందని అగ్రనటుడు నరేశ్ వీకే నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

# హానెస్ట్‌గా తీసిన గ్లోబల్ సినిమా 'కల్ట్'




'మొదటి అయిదు నిమిషాలకే ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా ఇది. ఇదో గ్లోబల్ కంటెంట్. అందుకే ఈ సినిమాను జపనీస్,స్పానిష్ భాషల్లో కూడా డబ్ చేశాం. ఇది భాషను దాటి వెళ్లే సినిమా. రెండు గంటల 20 నిమిషాల పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. యాక్షన్ కంటే ఆడియన్స్ డ్రామాకు కనెక్టవుతారు. నేను ఎక్స్‌పెరిమెంట్ చేసిన ప్రతిసారీ ఆడియన్స్ కనెక్ట్ అయ్యారు. ఇందులో ఎలాంటి ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్ ఉండవు. చాలా హానెస్ట్‌గా ఈసినిమా చేశాం. ఇందులో 150మంది ప్రొఫెషనల్ యాక్టర్స్ ఉన్నారు. వారంతా కేవలం నా కోసం ఈ సినిమాలో భాగమయ్యారు. నటుడిగానే కాక, దర్శకునిగా కూడా నాకు సంతృప్తిని ఇచ్చిన సినిమా 'కల్ట్" అని విశ్వక్‌సేన్ అన్నారు. ఆయన నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన సినిమా 'కల్ట్'. సందీప్ కాకరాల నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు. ఇంకా నిర్మాత సందీప్ కాకరాల, యాక్టర్ ఈజీ, అనిరుధ్, కార్తికేయ, తారక్ పొన్నప్ప కూడా మాట్లాడారు. గోవాలోని ఒక నిర్మానుష్య ఐలాండ్ ఎస్టేట్‌లో 300మందికి పైగా చిక్కుకుపోవడంతో ట్రైలర్ మొదలైంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా ట్రైలర్ సాగింది. ట్రైలర్‌లో విశ్వక్ పాత్ర విభిన్న కోణాల్లో కనిపించింది. వాస్తవంగా జరిగిన భయానక సంఘటనల స్ఫూర్తితో రూపొందిన తొలి ఇండియన్ స్లాషర్ థ్రిల్లర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు.

# షూటింగ్ పూర్తి




మెగా హీరో సాయిదుర్గతేజ్ నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ 'సంబరాల ఏటి గట్టు' రోహిత్ కేపీ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన 'బిహైండ్ ది సీన్స్' వీడియోలో ఈ సినిమా కోసం వేసిన భారీ సెట్స్‌ని, కొన్ని రా యాక్షన్ సన్నివేశాలతోపాటు టీమ్ మధ్య ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ని కూడా చూపించారు. పదికి పైగా భారీ షెడ్యూల్స్‌తో 160 రోజులకు పైగా షూటింగ్ జరిపామని, సాయిదుర్గతేజ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీగా 'సంబరాల ఏటిగట్టు' నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. షూటింగ్ పూర్తయిన సందర్భంగా యూనిట్ మొత్తానికీ కృతజ్ఞతలు తెలుపుతూ, టీమ్‌తో కలిసి హీరో సాయిదుర్గతేజ్ సంబరాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రంలో కన్నడ నటుడు ధనంజయ, ఐశ్వర్యలక్ష్మి, జగపతిబాబు, నరేష్ వీకే, సాయికుమార్, శ్రీకాంత్ మేక, అనన్య నాగళ్ల ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: వెట్రి పళనిసామి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్.



# ఈనెల 30న జ్యోతి పూర్వాజ్ "కిల్లర్" రిలీజ్

జ్యోతి పూర్వాజ్, పూర్వాజ్ ప్రధాన పాత్రలు చేసిన సై ఫై థ్రిల్లర్ సినిమా "కిల్లర్". మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఏ నిర్మిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహించాడు. ఈ నెల 30న థియేటర్లలో మూవీ రిలీజ్ కానుంది. ఈ నెల 21న ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఓవర్సీస్‌లోనూ "కిల్లర్" మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఓఎంజి పిక్చర్స్ ఈ సినిమాను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సంస్థ "కిల్లర్" సినిమాను అమెరికా, యూరప్, కెనడా, అరబ్ దేశాలు, మలేషియా, న్యూజిలాండ్, రష్యా వంటి దేశాల్లో విడుదల చేయనుంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040